వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 04 డిసెంబర్ 2022

## నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్న వారిపై కేసులు నమోదు చేయాలి

### - కలెక్టరుకు వినతిపత్రం సమర్పించిన తెదేపా నాయకులు



**కడప వైద్య విభాగం, డిసెంబరు 3, ప్రభాతవార్త:**

అన్యాయంగా, అక్రమంగా రైతుల పంటలను ధ్వంసం చేసి గుత్తేదారులు వారి ఇష్టానుసారంగా వేరుశనగ పైర్ల నుంచి రోడ్లు ఎనిర్మాణం చేసుకొని రైతులు వారి పైర్లకు నీరు పారించుటకు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకున్న పైపులైన్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి, టీటీడీ మాజీ ఛైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, కమలాపురం తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించి సమస్యలను వివరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ మైనింగ్ వారి ఒరిజినల్ రాయల్టీ ఫారం స్థానంలో నకిలీ రాయల్టీ ఫారం సృష్టించారని వెదురూరు క్వారీని సందర్శించి అక్కడ జరిగిన జరుగుతున్న అక్రమాల్ని ఆధారాలతో సహా పిర్యాదు వెంట అందించామని తెలిపారు. అక్రమ మైనింగ్ చేసిన గుత్తేదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నామన్నారు.

## ఎర్రచందనం దుంగలు స్వాదీనం : వ్యక్తి అరెస్ట్



**వీరబల్లి.డిసెంబర్ 03 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ ఐఎఫ్ఎస్ ముందస్తు సమాచారం మేరకు సానిపాయి రేంజ్ ఆఫీసర్ కె.పీరయ్య ఆద్వర్యంలో శనివారం సానిపాయి సెక్షన్ వీరబల్లి బీట్ పరిధిలో తెల్లవారుజామున సుమారు 3:30 గంటలకు గడికోట గ్రామం తువ్వమాదిగపల్లికు చెందిన చెన్నూరు చిన్నమయ్య కుమారుడు చెన్నూరు నాగార్జున, 8 ఎర్రచందన దుంగలను అక్రమ రవాణాకు సిద్ధం చేస్తుండగా పోలీస్‌లు అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఇతను చాలా రోజులునుంచి తప్పించుకుని తిరుగుతుండటంతో గమనించుకుని ఉన్న పోలీస్‌లు ముందస్తు సమాచారం మేరకు గుర్తించి పట్టుకుని అరెస్ట్ చేశారు. సుమారు ఒక లక్ష పదివేల రూపాయలు విలువగల 234 కేజీల ఎర్రచందన దుంగలను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నాగార్జున మీద చాలా రోజులు నుంచి నిఘా ఉంచామని ఇతని మీద సానిపాయి రేంజ్‌లో 2 కేసులు, వీరబల్లి పిఎస్‌లో 1 కేసు, సుండుపల్లి పిఎస్‌లో 1 కేసు నమోదయ్యాయని రేంజ్ ఆఫీసర్ పీరయ్య తెలిపారు. ఈ తనిఖీలో ఎఫ్ఎస్‌వో బాబా సాహెబ్, ఎఫ్‌బివో అనిల్‌కుమార్, పి.లీలాశ్రీహరి, టి.సాయిక్రిష్ణ, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఏ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన సీఎం జగన్

### - ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగిన సీఎం



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న సీఎం జగన్ దంపతులు

**పులివెందుల, డిసెంబరు 3, ప్రభాతవార్త :**

పులివెందులలో శనివారం నిర్వహించిన సీఎం పీఏ రవి కుమార్తె వివాహ వేడుకకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి వైఎస్ భారతిరెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివాహ వేడుక వద్ద సీఎంను పలువురు నాయకులు కలిశారు. స్థానికులు ఆయనతో కరచాలనం చేసేందుకు ప్రయత్నించారు. పలువురు ఇచ్చిన వినతులను అక్కడున్న సిబ్బంది స్వీకరించారు. అనంతరం వేదికపైకి వెళ్లి నూతన వధూవరులు హేమలత, గంగాధర్‌లను సీఎం జగన్, సతీమణి భారతిలు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# రోగం.. వచ్చిందా... జేబులో సొమ్ము.. గోవిందా...

### -వైద్య పరీక్షల పేరుతో హైటెక్ దోపిడి -రోగులకు తప్పని ఆర్థిక పరీక్షలు

### -జబ్బు చూసే వైద్యులకు డబ్బు..జబ్బు -రోగుల బలహీనతలతో యదేచ్ఛగా దోచుకొంటున్న ల్యాబ్‌లు

**పీలేరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త :**

రోగం..వచ్చిందా..అయితే మీ జేబులు ఖాళీనే. తుమ్మినా, దగ్గినా, జ్వరం వచ్చినా ఏ చిన్న రోగానికైనా మెడికల్ టెస్టులు చేయాల్సిందే. దీంతో చిన్న రోగాన్ని తగ్గించుకోవడానికి అందిన చోటల్లా అప్పులు చేసి పేద ప్రజానీకం రోగాలతో పాటు, అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. వైద్యో నారాయణోహరి అనే సూక్తి నేడు డబ్బో నారాయణోహరిగా మారిందంటే అతిశయోక్తి లేదు. ప్రభుత్వం వైద్య రంగానికి కోట్లాది రుపాయలు వెచ్చిస్తున్నప్పటికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్ల వైద్యులు డబ్బులను గుంజుతున్నారు. పేద, సన్న, మద్య తరగతి ప్రజలు అనే తేడా లేకుండా వీర బాదుడు బాదుతున్నారు. రగుల బలహీనతలను ఆధారంగా చేసుకొని అనేక మంది వైద్యులు పలు పరీల పేరుతో 'ఆర్థిక పరీక్ష' పెడుతున్నారు. ఈ తంతు పీలేరు పట్టణంలోనే కాకుండా రూరల్ వ్యాప్తంగా జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంత రోగులు అధికంగా వచ్చే పీలేరులోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కువగా జరుగుతోంది. పేరొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో ల్యాబుల పేరుతో చిన్నపాటి జ్వరం వచ్చే వాటికి అవసరమైతేనే టెస్టులు చేయాలి లేదంటే అవసరంగా రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు, ఎక్స రేలు వంటి వాటితో జేబుల్లోని డబ్బులను ఖాళీ చేస్తున్నారు. ఇక మందుల చీటీలు రాయిస్తారు అవి ఆసుపత్రికి అనుకొని ఉన్న మందుల దుకాణాల్లోనే లభ్యం అవుతాయి. వాటిల్లో కూడా సంబందిత వైద్యులకు పర్సంటేజ్‌లు ఉంటాయని పలువురు చెప్పుకొస్తున్నారు. ఇక సగటు మనిషి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లటానికి మొగ్గు చూపుతాడు. అక్కడ జబ్బులకు చికిత్సలు చేసే డాక్టర్లు సకాలంలో అందుబాటులో ఉండరు. ఒక వేళ ఉన్నా ఆ ఆసుపత్రిలో మందులు ఉండవు, ఉన్నా స్టాక్ లేదనే సమాదానం వస్తుంది. అందుకే ప్రాణాల మీద తీపితో ఎంత ఖర్చాయినా సరే భరించి ప్రైవేటు వైద్యుల వద్దకు పరిగెత్తుతున్నారు. ఇక్కడి నుండే కథ మొదలవుతుంది. పరీక్షలు పేరుతో హెటెక్ దోపిడి యధేచ్ఛగా సాగిపోతుంది. వైద్యవృత్తిని సేవా పరంగా కాకుండా వాణిజ్యం పరంగా భావించే వైద్యులు రోగి జబ్బుకి సంబంధించి అవసరం ఉన్నా లేకున్నా రకరకాల పరీక్షలు పేరుతో చీటీల రాసి చేతికి ఇస్తున్నారు. జబ్బు(రోగం) ఏమిటో తెలియక ఆందోళన పడతున్న రోగి దగ్గర చిల్లిగవ్వ లేకపోతే భార్య నగలు, పుస్తెలు అమ్మి, తనఖా అయినా పెట్టి రోగ పరీక్షలు చేయించుకోవాల్సి పరిస్థితి తెచ్చుకొంటున్నారు. పీలేరులో



ఓ ప్రైవేటు క్లినిక్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చాలా ఆసుపత్రుల్లో అక్కడే వివిధ పరీక్షలు చేసే ల్యాబులు ఉన్నాయి. కొందరు బయటి ల్యాబులకు పరీక్షలు రాస్తుంటారు. ఇందుకు గానూ ల్యాబులు వద్దనుండి డాక్టర్లు భారీగా పర్సెంటేజీలు గుంజుతుంటారు. ఇది సర్వసాధారణమే అయితే రోగికి వచ్చిన జబ్బు సాధారణమైతే కొంతలో కొంత పర్వాలేదు. అదే అత్యవసర కేసులు అయితే డాక్టర్లు వేసే బిల్లులకు రోగి మానసికంగా కుంగిపోయి కొత్త రోగం బారిన పడుతాడనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నా అనవసరమైన పరీక్షలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. పట్టణంలోని కొందరు వైద్యులు చిన్న గదిలో పెట్టుకొని వైద్యం చేసే డాక్టర్లు ఇప్పుడు పెద్ద పెద్ద భవనాల్లో వైద్యం చేస్తూ కోట్లాదిరుపాలయు గడిస్తున్నారు. వైద్య వత్తి సేవారంగమే కాని వ్యాపార రంగం కాదన్న విషయం ప్రతి వైద్యునికి తెలుసు. అయినా నాకేంటి రోగి జబ్బుతీవ్రతను బట్టి పైసలు ఇస్తారన్న ఆలోచనలతో వైద్యులు మెలుగుతున్నారు. పట్టణంలో ఇటీవల గత మూడు సంవత్సరాలుగా రోగానికింటే వైద్య పరీక్షలకు బిల్లులు అధికం అవుతున్నాయని భయపడుతున్నారు. క్లినిక్‌లు, స్కానింగ్‌లు, దయాగ్నస్టిక్ సెంటర్లు ఇటీవల పుట్టుగొడుగుల్లా వెలుస్తున్నా సంబంధిత అధికారులు ఎందుకు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారో వారే ఆలోచించాలి. అంతేకాక ప్రభుత్వం వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి వచ్చినా గ్రామీణుల అవగాహన రాహిత్యంతో ప్రైవేటు వైద్యుల దోపిడి యదావిధంగా కొనసాగుతోంది.

## గండికోట ముంపు వాసుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

### భారీ నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సమస్యలు వింటున్న మంత్రి అంబటి రాంబాబు

**కొండాపురం, డిసెంబరు 3, ప్రభాతవార్త :**

గండికోట ముంపు వాసుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి అంబటిరాంబాబు అన్నారు. శనివారం ఆయన పులివెందులలో సీఎం వైఎస్ జగన్ పర్యటనలో పాల్గొన్న అనంతరం కొండాపురం మండలంలోని గండికోట ఎత్తిపోతల పథకం ఫేస్1 పంప్‌హౌస్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గండికోట ప్రాజెక్టులో ముంపునకు గురైన గ్రామాలకు సంబంధించి పునరావాస ప్యాకేజీ, ఇతరా సమస్యలు ఉన్నాయని తమ దృష్టికి వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. అలాగే దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కడప జిల్లా జీవనాడి అయిన గండికోట ప్రాజెక్టును జిల్లా ప్రజల అవసరాల కోసం సాగు, తాగునీటికి ప్రారంభించారన్నారు. అదే విధంగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా గండికోట ప్రాజెక్టుకు సంబంధించి ముంపు గ్రామాలకు ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా రూ.10 లక్షలు ప్యాకేజీ ఇచ్చి హామీ నిలబెట్టుకున్నారన్నారు. అలాగే రాజశేఖర్‌రెడ్డి కట్టిన ప్రాజెక్టును ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే చూసి వెళ్లేందుకు వచ్చానన్నారు. అనంతరం ఆయనను అఖిలపక్షం నాయకులు, సీపీఎం నాయకులు ముచ్చుమర్రి మనోహర్‌బాబు కలిసి ప్రాజెక్టు కింద ముంపు గ్రామాలను ఆదుకోవాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శోభన్‌బాబు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## లాభాలొచ్చే పంటల్నే రైతులు పండించేలా అధికారులు ప్రోత్సహించాలి

### -రాష్ట్ర వ్యవసాయ అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి

### -రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి: జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా

### -జిల్లాలోని రైతులను అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు కృషి : జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి





**రాయచోటి.డిసెంబర్ 03 ప్రభాతవార్త**

లాభాలొచ్చే పంటల్నే రైతులు పండించేలా అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ అగ్రి మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో వ్యవసాయ, అనుబందరంగాల భాగస్వామ్య పక్షాల ముఖాముఖి చర్చా కార్యక్రమం జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా అద్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులు సమస్యలు సలహాలు సూచనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లటానికి జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి దాకా 23 జిల్లాలో చర్చా కార్యమ్రకాలు జరిగాయన్నారు. వ్యవసాయ మిషన్ ఉన్నత స్థాయి సలహాలను ప్రభుత్వానికి అందిస్తుందని ఆయన చెప్పారు. ప్రత్యేక బాధ్యతతో ముఖ్యమంత్రి వ్యవసాయ మిషన్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలలో జరగని కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతుందని ఆయన వివరించారు. రైతులకు సంబందించి జిల్లా స్థాయిలో పరిష్కరించలేని అంశాలను సిఎం దృష్టికి తీసుకెళతానన్నారు. అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి పంటలను వేయాలని సూచించారు. వ్యవసాయం సమస్యలలో లేదని ఆయన చెప్పారు. పిల్లలలో భూమిపై ఆపేక్షను పెంచాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయ రంగాన్ని లాభాల దిశగా నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నారని, క్షేత్రస్థాయిలో రైతులు సహకరించడానికి అధికారులు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సాగు చేసిన ప్రతి ఎకరాకు గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటూన్నరని, రైతు నష్టపోకుండా కనీస మద్దతు ధర ఇచ్చేలా చూస్తున్నారని అన్నారు. క్రమం తప్పకుండా వ్యవసాయ మండల సమావేశం నిర్వహిస్తూ జిల్లాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తూ పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఇ-క్రాఫ్ విధాగం, గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను దేశంలో అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. జిల్లాలో సమస్యలు ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు తెలుసుకోవడానికి రాష్ట్ర వ్యవసాయ అగ్రిమిషన్ వైస్ చైర్మన్ అన్నమయ్య జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా స్థాయి నుంచి క్షేత్ర స్థాయిలో పని చేసే అధికారులు కూడా సమన్వయంతో రైతుకు ఉపయోగపడాలన్నారు. జిల్లాలోని రైతులను అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం రైతులు పట్ల వ్యవసాయం పట్ల అత్యధిక శ్రద్ద చూపుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు కోసం వైఎస్సార్ రైతు భరోసా సున్నా వడ్డి రుణాలు, ఇన్పుట్ సబ్సీడి, రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు తదితర పథకాలను ప్రవేశబెట్టిందన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ స్థితిగతులను గురించి జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ వివరించారు. వివిధ మండలాల నుంచి వ్యవసాయ సలహా మండలి అద్యక్షులు, సభ్యులు, రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లా అధికారులు శాఖాపరంగా అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ సమీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా వ్యవసా అధికారిణి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన, మత్స్యశాఖ, ఏపిఎంఐపి, సిరికల్చర్ తదితర అనుబంద శాఖల జిల్లా అధికారులు, వ్యవసాయ, అనుబందశాఖల అధికారులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు దిన్నెపాడు రవిరాజు, బోద్‌షావలి వివిధ మండలాల నుంచి వ్యవసాయ సలహా మండలి అద్యక్షులు, సభ్యులు, రైతులు, పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి అరాచక పాలనతో రాష్ట్ర అదోగతి పాలు

### -గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు తీరని నష్టం

### -మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



**రాయచోటి.డిసెంబర్ 03 ప్రభాతవార్త**

జగన్‌రెడ్డి అరాచకపాలనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అదోగతి పాలయిందని రాయచోటి నియోజకవర్గం టీడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి మున్సిపాలిటీలోని 6వ వార్డు కొత్తపల్లిలో టీడిపి ఆద్వర్యంలో మన రాష్ట్రంకు ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొనసాగుతున్న అవినీతి అరాచకాలు గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసి మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని, టీడిపి నేతలపైదాడులు అక్రమకేసులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు అసంఘటిత కార్మికులు, విద్యుత్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అంగన్‌వాడీ వర్కర్‌లు, ఆశాకార్యకర్తలు, ఉపాద్యాయులు, ఉద్యోగులు పనిభారంతో అల్లాడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లన్ని గుంతలమయంగా తయారయ్యాయని, మున్సిపాలిటీల్లో సిమెంట్ రోడ్లు అద్వానంగా ఉన్నాయని, డ్రైనేజిల శుభ్రత పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆయన విమర్శించారు. అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర వ్యవస్థ గాడిన పడాలంటే రాబోయే 2024 ఎన్నికలలో తప్పనిసరిగా చంద్రబాబు రావాలని అందుకు ప్రజలంతా తెలుగుదేశం పార్టీని ఆదరించి రాష్ట్రాన్ని రౌడీ మూకల అరాచకాల నుంచి కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు బోనమల ఖాదర్‌వలి, రూరల్ అద్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాజంపేట పార్లమెంట్ టీడిపి అధికార ప్రతినిధి వతన్‌నిసార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ ఎస్.కె.హుస్సేన్, పట్టణ మైనార్టీ అద్యక్షులు అతావుల్లా, సోనిరాజ్ కలిమ్, టీడిపి నేతలు మైనుద్దీన్, బాబురెడ్డి, మన్సూర్, ప్రసాద్, కొట్టేచలపతి, మహబూబ్‌బాష, రెడ్డెయ్య, ఎండి ఇలియాజ్, ముబారక్, హాజీ, అత్తర్ జావిద్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిరాణ షాపులో చోరీ

### 24 గంటల్లో రికవరీ చేసిన పోలీసులు



షాపును పరిశీలిస్తున్న అర్బన్ ఎస్ఐ కత్తి వెంకట రమణ.

**బద్వేలు అర్బన్, డిసెంబరు 03 ప్రభాతవార్త :**

పట్టణంలోని మైదుకూరు రోడ్డు పోలేరమ్మ దేవస్థానం పక్క సందు రెడ్డెయ్య మఠం వీధిలో నివాసం ఉండే మల్లేముల నారాయణ అనే వ్యాపారి దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో కిరాణా షాపు తాళాలు కోసి షాపులో ఉన్న నగదు, కొంత సామాగ్రి దొంగలించిన సంఘటన చోటు చేసుకుంది. కిరాణా షాపు యజమాని పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే ఎస్ఐ కత్తి వెంకటరమణ తమ సిబ్బందితో చోరీకి గురైన షాపును పరిశీలించి తమ సిబ్బంది సహకారంతో 24 గంటల్లో అపహరించిన సొమ్మును రికవరీ చేశారు. పోయిన సొమ్మును తమకు దక్కదు అనుకున్న తరుణంలో తక్షణమే ఎస్ఐ కత్తి వెంకటరమణ వెంటనే రికవరీ చేయడం పట్ల షాపు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎస్ఐ కత్తి వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తక్షణమే ప్రజలకు రక్షణ కల్పించే విధంగా వారి సమస్యలు పరిష్కరించే విధంగా పోలీసులు ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఇటీవల జరిగిన మిస్సింగ్ కేసులను కూడా చేధించడంలో కూడా పోలీసులు ఎంతగానో కృషి చేయడం జరిగిందని, అలాగే కిరాణా షాపులో పోయిన సొమ్మును ప్రత్యేక దృష్టిపెట్టి వెంటనే రికవరీ కూడా చేయడం జరిగిందన్నారు. పోలీసుల విధుల పట్ల తాము ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు రక్షణ కల్పించే విధంగా విధులు నిర్వహించడమే తమ బాధ్యతగా ఉంటున్నామన్నారు. ప్రజలు పోలీసు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా అత్యవసర సమయంలో సమస్యలు ఏర్పడితే వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేసి పోలీసుల సేవలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయ్ రామరాజు





**కడప, డిసెంబరు 3, ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 6న జిల్లాలో పర్యటించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా.. అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ స్పందన హాలులో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జేసీ సీ.ఎం.సాయికాంత్ వర్మ, కడప నగర పాలక సంస్థ కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పాడ ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, డ్వామా, డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, పెద్దిరాజు , డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జిజిహెచ్ సూపర్ ఇన్ టెండెంట్ డా. వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, డిటిసి మీరా ప్రసాద్, డీపీవో ప్రభాకర్ రెడ్డి ,సిపివో వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ లబ్ది

### -స్వగ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి



**రామాపురం.డిసెంబర్ 03 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికి దిక్సూచిగా మారిందని ఇంటింటా సంక్షేమ లబ్ది సాగుతోందని వైఎస్సార్‌సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సుద్దమళ్ల గ్రామంలోని ఓబుల్‌రెడ్డిగారిపల్లి, దిగువ హరిజనవాడ, తొట్టివాండ్లపల్లి, ఎర్రమరెడ్డిపల్లి గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాంత్‌రెడ్డికి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. సమస్యలపై ఆరాదీశారు. ఈ సందర్బంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశబెట్టిన నవరత్న పథకాలుతో సకల జనుల సంక్షేమం జరుగుతోందన్నారు. ఓబుల్ రెడ్డిగారిపల్లి ప్రాధమిక పాఠశాలలో నాడునేడు కింద జరిగిన పనులను ఆయన అక్కడ ఉపాద్యాయులును అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు జగనన్న గోరుముద్ద సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్వగ్రామమైన సుద్దమళ్లలో గడప గడపనా శ్రీకాంత్‌రెడ్డికి జనం నీరాజనాలు పలికారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే ప్రజలతో మమేకమయ్యారు. బృహత్తర పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సిఎం జగన్‌కు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జనార్దన్‌రెడ్డి, జెడ్‌పిటిసి మానసవెంకటరమణ, మార్కెట్‌కమిటి చైర్మన్ కర్ణప్ప విశ్వనాధరెడ్డి, సర్పంచ్‌లు సంఘ మండల అద్యక్షుడు నాగభూషణ్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, వైస్ ఎంపిపి రవిశంకర్‌రెడ్డి, బాబు, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య IVలో

పంటకు మందు పిచికారి చేస్తూ ప్రమాదవశాత్తు రైతు మృతి IIIలో

## ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

ప్రొద్దుటూరు డిసెంబర్ 3, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని వాజ్పేయి నగర్ లో ఆక్రమిత స్థలాలను తొలగించి హక్కుదారులకు అప్పజెప్పాలని హైకోర్టు అధికారులకు ఆదేశించిన నేపథ్యంలో 120 మంది వాజ్పేయి నగరవాసులకు ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు శనివారం భూమి పూజ చేసి నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా శనివారం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మీనాపురం జగనన్న కాలనీలో వాజ్పేయి నగర వాసులకు ఇంటి స్థలాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. వాజ్పేయి నగర్ ఆక్ర మిత స్థలాలలో నిర్మించుకున్న గృహాలను తొలగించే క్రమంలో తనపై దుష్ప్ర చారం చేస్తున్న ప్రజా సంఘా లు ప్రతిపక్ష పార్టీలపై ఆయన మండిపడ్డారు పేద ప్రజలకు న్యాయం చేయడమే తనకు తెలుసునని తెలిపారు వాజ్పేయి నగర్ స్థలాలపై తనకు కన్ను పడిందన్న విమర్శలకు ఆయన ఘాటుగా స్పందించారు పట్టణంలో ఎలాంటి ఆక్రమణలు చేయలేదని ఈ సందర్భంగా వివరించారు ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేపించే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పిట్టా బాలాజీ కొత్తపల్లె పంచాయతీ సెక్రెటరీ నరసింహులు గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

వాల్మీకిపురం, డిసెంబరు 3 ప్రభాతవార్త:



జిల్లా వైద్యఆరోగ్య అధికారి ఆదేశాలు మేరకు శనివారం వాల్మీకిపురం లో టీబీ ముక్త భరత్ పోషక అభియాన్ కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిధిలోని 10 మంది వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకున్నారు. పట్టణా నికి చెందిన డాక్టర్ శ్రీనివాసులు బ్యాంకు ఉద్యోగి మోహన్‌రామ్ సహకారంతో పోషకాహారాన్ని పంపిణీ చేశారు. క్షయ రోగులు ప్రతిరోజు మంచి ఆహారం తీసుకుంటూ క్రమ పద్ధతిలో మందులు వాడా లని తెలియజేశారు. కార్యక్రమంలో టీబీ యూనిట్ అధికారులు మురళి, నాగిరెడ్డి, నాగరత్న వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

వాల్మీకిపురం, డిసెంబరు 3 ప్రభాతవార్త:



ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పరిపాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనబడు తుం దని టీడీపీ అన్నమయ్య జిల్లా మైనారిటీ సెక్రటరీ సయ్యద్ షబ్బీర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వాల్మీకిపురం పట్ట ణంలో పార్టీ ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార క్రమం చేపట్టారు. ప్రస్తుత ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాటే ఇంటింటా ప్రజాభిప్రాయసేకరణ చేపట్టారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి చంద్రబాబునాయుడు సీఎం కావడం తథ్యం అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు బొక్క సం రామకష్ణ, సయ్యద్ షఫీ, కువైట్‌బాబు, సయ్యద్‌బాషా, ఆనంద పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చరమగీతమే

మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



అరాచక వైసిపి పాలనకు చమరగేతం పాడాల్సిందేనంటూ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పిలుపునిచ్చారు. శని వారం పట్టణంలోని 23వవార్డు అమ్మినేని వీధిలో ఇదేమి ఖర్మ అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా వైఎస్ఆర్ ప్రభుత్వం మూడున్నరేళ్ళల్లో చేపట్టిన ప్రజా వ్యతిరేక విదానాలను ఇంటింటికి తీసుకువెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు. అభివృద్ధి చేశామంటూ గొప్పలు చెప్పుకొంటున్న వైకాపా ప్రభుత్వానికి బుదిచెప్పే కాలం ఆశన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఎ.మస్తాన్, జోలిపాలెం భవానిప్రసాద్, సిద్దప్ప, పులి మహాలక్ష్మి, మధుబాబు, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పెన్షన్ పెంచాలి

మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



మదనపల్లె దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రోజా ప్లాట్స ఏరియా నందు చైతన్య సర్వీస్ సొసైటి ముత్తు ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో అంత ర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురష్కరించుకొని కేక్‌కట్ చేసి చిన్నారి బాల బాలలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మౌళాలి ఆధ్వర్యంలో చిన్నారులకు పెన్నేలు, పెన్సల్స్, నోటు బుక్కు లు విద్యార్థులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రతిభావం తులకు అన్ని రకాలైన సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం దివ్యాంగులకు రూ.3వేల నుంచి 6వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రఘు, వెంకటేష్, ఖాజా, ముత్తు, కవితారాణి, గిరిజమ్మ జివిఎస్ బాబు, చిన్నారి బాల బాలికలు పాల్గొన్నారు.

## రక్తహీనతను అధిగమించేందుకే రక్తదానం

కడప కార్పొరేషన్, డిసెంబరు 3, ప్రభాతవార్త:



మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికా హారంతో పాటుగా రక్తం చాలా అవసర మని వైకాపా యువ నాయకులు గువ్వల శివారెడ్డి పేర్కొన్నారు. రక్తహీన తను అధిగమించేందుకు యువకులు ముందు కు వచ్చి రక్తదానం చేయాలన్నారు. శని వారం జడ్పీటీసీ సభ్యులు నరేన్ రామాం జులురెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదా నం ఇచ్చినట్లు తెలిపారు. రక్తదాన శిబిరంలో సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, కార్పొరేటర్ పాకా సురేష్ పాల్గొని మాట్లాడుతూ జడ్పీటీసీ సభ్యులు నరేన్ రామాంజనేయులురెడ్డి ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో అర్జున్, సుబ్బరాయుడు, సిద్ధూ, నాగమల్లారెడ్డి పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

కడప కార్పొరేషన్, డిసెంబరు 3, ప్రభాతవార్త:



రక్తహీనతతో బాధపడేవారిలో అధి కంగా గర్భిణీ స్త్రీలు ఉన్నారని 21వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి సుబ్బరాయుడు, నాయకులు మరికుమార్‌రెడ్డి అభి ప్రాయ పడ్డారు. రక్తహీనత ఎదుర్కొంటున్న జిల్లా గా కేంద్రం గుర్తించింది. దీన్ని అధిగమించేందుకు, జడ్పీటీసీ సభ్యులు పి.నరేన్ రామాంజుల్‌రెడ్డి జన్మదిన సంద ర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంద మంది యువకులు రక్తదానం చేశారన్నారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, కార్పొరేటర్ పాకా సురేష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను జడ్పీటీసీ సభ్యులు నరేన్ రామాంజులురెడ్డి పరిష్కరిస్తు న్నారని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటరు బాలస్వామిరెడ్డి, షంషీర్, నాయకులు ఇలియాస్, అన్సర్, అక్బర్, కమల్‌బాషా, వీరారెడ్డి, మేసా ప్రసాద్, గువ్వల శివారెడ్డి, అర్జున్, సిద్దు, నాగమల్లారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, చెన్నయ్య, బీసీ నేతలు గోవిందనాగరాజు, సీఆర్ఐ సునీల్ పాల్గొన్నారు.

## ఆకేపాటి అనసూయమ్మకు డిప్యూటి సిఎం, ఎంపి, ఎమ్మెల్యే నివాళులు



ఆకేపాటి అనసూయమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల, తదితర నేతలు

రాజంపేట అర్బన్, డిసెంబరు 3 ప్రభాతవార్త

జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాతృమూర్తి ఆకేపాటి అనసూయమ్మ పార్థివదేహానికి వైకాపా నేతలు ఘనంగా నివాళులర్పించారు. అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ మరణించిన అనసూయమ్మ పార్థివదేహం శనివారం ఉదయం ఆకేపాటి ఎస్టేట్‌కు చేరింది. ఉప ముఖ్యమంత్రి ఎస్.అంజాద్‌బాషా, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, రెండు నియోజకవర్గాల్లోని పలువురు నేతలు అనసూయమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డిలను పరామర్శించారు. అనసూయమ్మ మృతికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతిమ యాత్రలో ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఆకేపాటి మురళిరెడ్డి, చొప్పా ఎల్లారెడ్డి, కుందానెల్లూరు గోపిరెడ్డి, వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రోత్సహించాలి

నందలూరు, డిసెంబరు 3

ప్రభాతవార్త



దివ్యాంగులను హేలన చేయ కుండా వారిని ప్రతిఒక్కరు ప్రోత్స హిస్తే ఏ రంగంలోనైనా రాణించగలరని నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాం శాల ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి తెలిపారు. శనివారం నాగిరెడ్డిపల్లె పంచా యతి పరిధిలోని ఇసుకపల్లెలో ఉన్న భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంగి రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు సర్వశిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలు, ఉపకార వేతనాలు, రవాణా బత్యం, ఎస్కార్డు అలవెన్స్, చిన్నపాటి శస్త్ర చికిత్సలు లాంటివి సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు. మాజీ ఎంఆర్‌సి అల్లం అశోక్‌కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులు శాస్త్రవేత్తలుగా, గొప్ప క్రీడాకారులుగా, ఐఎఎస్ స్థాయి ఉద్యోగాల్లోను రాణిస్తున్నారని వీరికి ప్రత్యేక రిజర్వేషన్లు కూడా ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకొన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి పాల్గొన్న ప్రతిఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు కన్నయ్య, ఐఇఆర్‌సిలు శ్రీదేవి, రంగస్వామి, ఉపాధ్యాయులు చంద్ర, రాజే శ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జీవీతో చింతల బేటీ

పీలేరు, డిసెంబరు 3 ప్రభాతవార్త :



జీవీ శ్రీనాథరెడ్డి తో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు మాజీ శాసన సభ్యులు జి ల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ జీవి. శ్రీనా థరెడ్డితో పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి శనివారం ఆయన స్వగ హంలో మర్యాదపూర్వకంగా బేటీ అ య్యారు. జీవి. శ్రీనాథరెడ్డి త్వరలోనే వైఎస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్న నేపథ్యంలో వైసీపీ ఎమ్మెల్యే చింతల, జీవి తో కలవడం శుభపరిణామమని పలువురు తెలిపారు. రాబోయే కాలంలో పీలేరు నియోజకవర్గంలో వైసీపీకి తిరుగులేని విధంగా గెలుపు బాటలో పయనించుటకు జీవి తోడ్పాటు అందిస్తారని తెలుస్తుంది. చింతల వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కడప గిరిధర్‌రెడ్డి, పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, మైనారిటీ యువ నాయ కులు అబ్దుల కలీం, మాజీ సర్పంచి హుమయూన్, చక్రధర్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిప్యూటీ తహాశిల్దారు

నందలూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నందలూరు పంచాయతిలో గల పోలింగ్ బూతులు 91, 92లను శనివారం మండల డిప్యూటీ తహాశిల్దారు మోహనకృష్ణ ఎలక్షన్ స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా బూతలను సందర్శించడం జరిగిందన్నారు. ఇందులో బిఎల్‌ఒ అధికారులు ఎస్.శ్రీనివాసులు, కె.హిమబిందులు పాల్గొన్నారు.

## కలికిరిలో మాజీ సిఎం సుడిగాలి పర్యటన

కలికిరి, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



మండలానికి రెండు రోజులు పర్య టన నిమిత్తం విచ్చేసిసన మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం పలు పంచాయితీల్లో సుడిగాలిపర్యటన చేశారు. పత్తేగడ పంచాయితీ, కొటాల గ్రామంలో గత మార్చి 12న మాజీ సర్పం చ్ రెడ్డినాగయ్య మృతి చెందాదు. మాజీ సర్పంచ్ మాజీ సిఎం కుటుం బానికి అత్యంత సన్నిహితుడు, శనివారం కిరణ్‌కుమార్‌రెడ్డి రెడ్డినాగయ్య సమాధి వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అక్కడ నుంచి పల్లవోలు కస్పాలో నిర్మించిన చౌడేశ్వరీ అమ్మవారి ఆలయానికి వెళ్ళి దర్శించుకొని నల్లారి కుటుంబ ఆత్మీయు లను పలకరించారు. అనంతరం కలికిరి ఆర్‌అండ్‌బి అతిధిగృహానికి చేరుకొని తిరిగి బెంగుళూరు బయలుదేరి వెళ్ళారు. దీంతో మండల రెడ్డిప్పరెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ సిఎం పిఎ క్రిష్ణప్ప, నల్లారి కుటుంబ అభిమానులు, మాజీ సిఎంకు ఘనంగా వీడ్కోలు పలికారు. దీంతో కిరణ్‌కుమార్‌రెడ్డి పర్యటన ముగిసింది. కార్యక్రమంలో మర్రి కుంటపల్లె సర్పంచ్ రెడ్డిరామ్, ఎంపిటిసి చిరంజీవిమ్మ, నాయకులు చిన్నరెడ్డయ్య, వాసునూరి వెంకటపతి శ్రీనివాసులు, చెన్నబసవయ్య, ఛల్లయ్య, సుధాకర్‌రెడ్డి, జనార్ధన్‌గౌడు పలువురు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

కడప డిసెంబర్ 3, ప్రభాతవార్త



హెలెన్‌కెల్లర్ బధిరుల ఉన్నత పాఠశాల, ఇంటర్,డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపు కున్నారు. దివ్యాంగ విద్యార్థులకు జిల్లాస్థాయి టాలెంట్ సర్చ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాం డెంట్, ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## మరో జాతీయ అవార్డుకు ఎంపికైన తాహిర్

కడప వైద్య విభాగం, డిసెంబరు 3, ప్రభాతవార్త:



కడప నగరంలోని మారుతీనగర్‌లో నివాస ముంటున్న సామాజిక సేవకుడు జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహిర్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ జాతీయ అవార్డు పురస్కార కార్యక్రమం ఈనెల 5వ తేదీ సోమవారం మహారాష్ట్ర ముంబైలో ఉన్న ఫైవ్‌స్టార్ హోటల్ పెనుసులా గ్రాండ్ వెస్ట్ అంథేరి నందు జరుగుతుంది. తాహిర్ మాట్లాడుతూ ఏపీ నుంచి తనను ఒక్కరినే ఎంపిక చేశారన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

## కాలంచెల్లిన మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

వీరపునాయునిపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త :



రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి శ్యామ్‌బాబు

కాలం చెల్లిన పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి శ్యామ్‌బాబు అన్నారు. వీరపునాయునిపల్లెలోని పురు గు మందుల దుకాణాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగు మందులు కొనుగోలు చేసే ప్రతి రైతు కడా తప్పనిసరిగా రశీదు పొం దాలని తెలిపారు. అనుమతి లేని బయో ఉత్పత్తులను విక్రయించరాదని తెలిపా రు. విత్తన, పురుగు మందులు, ఎరువుల డీలర్లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిష్టరు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామికి పూజలు

గోపవరం,డిసెంబర్ 3 ప్రభాతవార్త;



మండలంలో వల్లెరవారిపల్లెకు సమీపాన వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి మార్గశిర మాస రెండవ శనివారం వైభవంగా ప్రత్యేక పూజలను నిర్వ హించారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి పరి సర గ్రామాలనుంచి అదిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వీడియో కాల్ ద్వారా సుదూర ప్రాంతాలనుంచి రాజకియ నాయకులు, సినీ ప్రముఖులు, స్వామి కార్యక్రమాన్ని దర్శించుకొ న్నారు. ఆలయ పూజారి శ్రీ పెంచలయ్య స్వామి భక్తి శ్రద్దలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.చీడ పీడలలాంటి మరెన్నో ఇబ్బందులకు గురైన అభాగ్యులు శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కన్నుల పండుగదా వీక్షించి తరీస్తూన్నారు.అదే విదంగా వీడియో కాల్ ద్వారా సుదూర ప్రాంతంలోని మరికొందరు భక్తులు శ్రీ స్వామి వారి కార్యక్రమాలను వీక్షించారు.ప్రతి వారం క్రమం తప్పకుండా ప్రత్యేక పూజలో ఈ దేవదేవుని దర్శించుకోవడం భక్తులకు వరంగా మారింది.కాగా నారాయణరావు దర్మపత్ని శ్రీరామ పావణిలు అన్నదానానికి అవసరమైన ఆర్దిక సహాయాన్ని అం దచేసారు.కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు,

## 400 లీటర్‌ల సారా ఊట ద్వంసం

చిన్నమండెం.డిసెంబర్ 03 ప్రభాతవార్త



మండలంలోని పడమటికోన వడ్డిపల్లి గ్రామం శివా రులలో డ్రమ్ములలో ఉన్న నల్లతుమ్మ చెక్క సారా ఊట సుమారు 400 లీటర్‌లను శనివారం ఎస్ఐ రమేష్‌బాబు, సిబ్బంది పక్కా సమాచారం మేరకు దాడి చేసి సారా ఊట ను ద్వంసం చేశారు. సారా కాయడం కాని అసాంఘీక చర్యలకు పాల్పడు వారిపై కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.

## తిరుమల నుండి శ్రీశైలంకు పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే జగ్గారెడ్డికి సంఘీభావం

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 3ప్రభాతవార్త:



తిరుమల నుండి శ్రీశైలంకు పాద యాత్ర చేస్తున్న ఎమ్మెల్యే జగ్గారెడ్డికి బి. కోడూరు మండలం నాయకులు మాజీ జడ్పీటిసి రామక్రిష్ణ, రెడ్డి , లక్ష్మీనరసరెడ్డి, మార్కెట్ యార్డ్ మెంబర్ రామచంద్రారెడ్డి, చిన్నారెడ్డి, పాయలకుంట వెంకట సుబ్బయ్య తదితరులు సంఘీభావం తెలిపారు.

## బిసి మహాసభ పోస్టల్ విడుదల

రాయచోటి రూరల్, డిసెంబర్ 3ప్రభాతవార్త:



ఈనెల 7వ తేదీ జరిగే బిసి మహా సభకు ఇందిరాగాంధీ స్టేడియం విజయ వాడకు బిసిలందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ వండాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బిసి మహాసభ జయప్రదం పోస్టల్ విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో అన్నమయ్య జిల్లా బిసి సంక్షేమ అధ్యక్షుడు మల్లికార్జున, బిసి సంక్షేమ సంఘం రాయచోటి నియోజకవర్గం అధ్యక్షుడు వేంపల్లి అమీర్‌బాషా, కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్, బుజ్జిబాబు, జావీద్, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర బిసి యువజన అధ్యక్షుడు నూర్‌బాషా, బిసి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ షాట్‌పుట్ పోటీలకు 'శాన్వి' హైస్కూల్ బాలిక ఎంపిక

రాజంపేట అర్బన్, డిసెంబరు 3 ప్రభాతవార్త

రాజంపేట మండలం బోయనపల్లెలోని శాన్వి సిబిఎస్ఇ హైస్కూల్‌కు చెందిన లిఖితవర్షిణి జాతీయ షాట్‌పుట్ పోటీలకు ఎంపికైంది. గతనెల 30న, ఈనెల 1, 2 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో సిబిఎస్ఇ జోనల్ లెవల్ అథ్లెటిక్ క్లస్టర్-7 నిర్వహించిన పోటీల్లో 8వ తరగతి చదువుతున్న లిఖితవర్షిణి మొదటిస్థానంలో నిలిచి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ శరత్‌కుమార్‌రాజు తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా లిఖితవర్షిణిని శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మెమెంటోను ప్రధానం చేసి అభినందించారు. అనంతరం లిఖితవర్షిణితో పాటు ఆమె తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్‌రాజు మాట్లాడుతూ చదవులోనే కాకుండా క్రీడల్లో కూడ ప్రతిభ చూపాలని కోరారు. జాతీయ పోటీలకు ఎంపికైన లిఖితవర్షిణి స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సుబ్రమణ్యంరాజు, ఉపాధ్యాయులు, పిఇటి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన అభివృద్దిని బావితరాల వారికి అందిస్తాం

### ఎంఎస్‌ఓ,నాగరాజు

గోపవరం, డిసెంబర్ 3 ప్రభాతవార్త;



మెరుగైన అభివృద్దిని బావితరాల వారికి అందిస్తాం అని మండల ప్రత్యే కాధికారి ఎం,నాగరాజు అన్నారు. మం డలంలోని పిపి కుంటలో నిర్మిస్తున్న గృహనిర్మాణాలను శనివారం అదికారుల బృందం పరిశీలించింది, ఈ సందర్భం గా ఎంఎస్‌ఓ నాగరాజు విలేఖరులతో మాట్లాడుతూ నాణ్యత కల్గిన గృహాలను నిర్మించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికి 12 గృహాలకు స్లాబ్‌లు పూరైయ్యాయన్నారు. ఈ గృహ నిర్మాణాలకు మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.కార్యక్రమంలో పిఆర్‌ఏఈ చిట్టి బాబు, కార్యదర్శి శ్రీనివాసుల్‌రెడ్డిలు పాల్గోన్నారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ

వేంపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త :



వేంపల్లె బలిజ సంఘం వీధి లో అయ్యప్ప పడిపూజ వైభవంగా నిర్వహించారు. శనివారం రాత్రి బలి జ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళ్లాయప్ప, పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ భక్తులందరికీ భిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్ప భక్తులం దరు భజనలు, మేళతాళాలతో భక్తి కీర్తనలు, అయ్యప్ప గీతాలు ఆలపించారు. దీంతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప పాటలతో మార్మోగింది. ముందుగా గురుస్వా మి రామ్మోహన్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ భక్తులందరు పాల్గొని పూ జలు చేశారు. అయ్యప్పస్వామి అరటి దబ్బలతో 18మెట్లను ఏర్పాటు చేసి వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో నంబూరు శ్రీధ ర్, నంబూరు సుదర్శన్, నంబూరు సాయికుమార్, కుటుంబ సభ్యులు, తదిత రులు పాల్గొన్నారు.

## చెన్నూరులో ఇదేం కర్మ కార్యక్రమం

కడప, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



చెన్నూరు గ్రామం నందు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఒకటో వార్డు మరియు 13వ వార్డు గాంధీనగర్ నందు చేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి షబ్బీర్ హుస్సేన్ ఒక వార్డ్ మెంబర్ రాంబాబు సుదర్శన్ రైతు నాయకుడు బాలకృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి చిన్నయ్య పోస్టల్ సుబ్బరాయుడు చెన్నయ్య ఎద్దుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## దివ్యాంగుల సేవయే దేవుడి సేవ

కొండాపురం, డిసెంబరు 3, ప్రభాతవార్త :



మాట్లాడుతున్న ఎంఈవో ఓబులేసు

దివ్యాంగుల సేవయే దేవుడి సేవ అని కొండాపురం ఎంఈవో ఓబులేసు పేర్కొన్నారు. శనివారం దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దివ్యాంగుల తల్లిదండ్రుల సేవలను కొనియాడారు. జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యా యుడు భరత్‌రెడ్డి మాట్లాడుతూ రైల్వేపాసులు, సదరం సర్టిఫికెట్లు అందరికీ అం దేటట్లు చూస్తామని తెలిపారు. పీడీ ఇజ్రాయిల్, ఎంపీపీఎస్ హెచ్ఎం రాజులు, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగు లకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బట్టల పంపిణీ

రాయచోటి.డిసెంబర్ 03 ప్రభాతవార్త



రాయచోటి పట్టణం మాసా పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బట్టలు ఉపాధ్యాయుడు వెంకటనారాయణ పంపిణీ చేశారు. ప్రపంచ దివ్యాంగులు దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులమని అధైర్యపడకుండా ఆత్మస్థైర్యంతో పట్టుదలతో చదివినట్లయితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చనని అన్నారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను అందిపుచ్చుకుని ఉన్నత వ్యక్తుగా రాణించాలన్నారు. సమ్మిళిత విద్య ఉపాధ్యాయుడు వెంకటనారా యణ మాట్లాడుతూ వికలాంగతత్వం కలుగుటకు అనేక కరణాలు ఉన్నాయని పాప కర్మలన నమ్మరాదని అన్నారు. ఈ సదర్భంగా ఆయన పాఠశాలలో దివ్యాం గ విద్యార్థులైన గంగాదేవి, అశ్విని, లతీఫ్, గోపాలక్రిష్ణ మరియు శివఫణిరెడ్డికి బట్టలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను మానవతా దృష్టితో ఆదుకోవాలి

రామాపురం.డిసెంబర్ 03 ప్రభాతవార్త



దివ్యాంగుల పట్ల ప్రేమాభిమానాలతో మానవతా దృక్పథంతో ఆదుకోవాలని మండల విద్యాశాఖాధికారి రామక్రిష్ణుడు అన్నారు. మం డల కేంద్రంలోని భవితా కేంద్రంలో శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగులను ప్రతి ఒక్కరూ చిన్న చూపు చూడడం తగదన్నారు. వారిలో ఒక అవయవం లోపం ఉన్న మిగతా విషయాలలో దృఢత్వమైన శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటాయన్నారు. తల్లిదండ్రులు సమాజం వారిలో ఉన్న అంశాలను తెలుసుకుని వారికి ఆయా రంగాలలో ముందుకు తీసుకురావాలన్నారు. ప్రపంచ మేధావులలో చాలమంది దివ్యాంగులు ఉన్నారని గుర్తు చేశారు. సమావేశంలో ఐఆర్‌టి జమాల్‌బాష, అలివేలమ్మ, ఉపాధ్యాయుడు మునీర్‌వలి, ఎంఆర్సీ సిబ్బం ది ఫల్గునరెడ్డి, చంద్రశేఖర్, గోవర్ధన్, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటి సీఎంకు ఘన సత్కారం

వేంపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త :



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడును శనివారం ఘనంగా సత్కరించారు. నందిపల్లెలో సర్పంచి సులో చన, ఏపీఎస్ఆర్టీ కోఆర్డినేటరు శ్రీకాంత్‌రెడ్డిలు ఆయనను సాదరాభిమానంగా ఆహ్వానం పలికి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం పాలరాతితో తయారు చేసిన బుద్ధవిగ్రహాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచి సులోచన మా ట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 461 పంచా యతీలు కొత్తగా ఏర్పడ్డాయని, అందుకు సంబంధించిన నిధులు, అభివృద్ధి ఆన్‌లైన్‌లో ఐడి నమోదు కాలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లాఉ. ఆన్‌లైన్‌లో పాత ఐడీలు మాత్రమే చూపిస్తున్నాయని, కొత్త పంచాతీయలకు ఇంకా ఐడిలు చూపించలేదన్నారు. దీంతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడి త్వరిత గతిన ఐడీలు నమోదు చేసి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రామాపురం.డిసెంబర్ 03 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సరస్వతి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌రెడ్డి అన్నారు. మండలంలోని సరస్వతి పల్లి పంచాయతీ దళితవాడలో శని వారం సందర్శించారు. ఈ సందర్భంగా వాటర్ స్కిన్ ఫైప్ లైన్ ఓవర్ హెడ్ ట్యాంక్ గ్రామంలోని డ్రైనేజి కాలువలను పరిశీలిం చారు. అనంతరం ఓవర్ హెడ్ ట్యాంక్ దగ్గర ఉన్న బురద గుంటలను గ్రీన్ అంబాసిడర్స్ తో తొలగింపచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో అంటు వ్యాధులు ప్రభలకుండా ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతగా తమ ఇంటి పరిసాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట సచివాలయం సిబ్బంది గ్రామస్థులు పాల్గన్నారు.

## దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టం

వేంపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త :



దివ్యాంగులకు సేవ చేయడం ఎంతో అ దృష్టమని జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు, వేంపల్లె ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డిలు పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని శనివారం వేంపల్లె భవిత దివ్యాంగుల కేంద్రంలో ఐఈఆర్టీ యశోధ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే తప్ప మనసుకు కాదన్నారు. విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపి వారిని అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న వేంపల్లె భవిత దివ్యాంగుల కేంద్రం సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జడ్పీ ఉర్దూ హైస్కూల్ హెచ్ఎం ఖాజీపర్వీన్ మాట్లాడుతూ వేంపల్లె భవిత దివ్యాంగుల కేంద్ర సేవలు రాష్ట్రస్థా యిలో గుర్తింపు పొందినట్లు తెలిపారు. ప్రొద్దుటూరు మదర్‌థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి షాకీర్‌హుసేన్‌బాషా, అల్తాఫ్, దివ్యాంగుల చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. జడ్పీ ఉర్దూ హైస్కూల్ ఉపాధ్యాయులు రాజు దివ్యాం గ చిన్నారులకు బస్సుపాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ రామాంజులరెడ్డి, ఫిజియోథెరఫిస్టు డాక్టర్ ఆనంద్, సుజాత, సూర్యకుమారి, నాగమణి, అబ్దుల్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సేవ పూర్వజన్మ పుణ్యఫలం

**– మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి**

**తంబళ్లపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



అభం శుభం తెలియని దివ్యాంగులు దేవుని బిడ్డలతో సమానమని వారి సేవ పూర్వజన్మ పుణ్యఫలమని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి సూచించారు. శనివారం ఎంఈవో త్యాగ రాజు ఆధ్వర్యంలో భవిత సెంటర్‌లో అంతర్జాతీయ దివ్యాంగ పిల్లల దినోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి కోసం నేటి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని భవిష్యత్తులో అంగవైకల్యం రాకుండా తాగు నీరు కాలుష్య నివారణ కోసం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో స్వచ్ఛ నీటి సరఫరా జరుగుతోందని చెప్పారు. దివ్యాంగులకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఎంఈవో మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు వారికి నచ్చిన రీతిలో విద్య, వికాసం పెంపొందించి వారికి అవయవాల క్రమబద్ధీకరణకు విధిగా ఫిజియోథెరపి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 7వ తేదీన మదనపల్లె లో 18 ఏళ్లలోపు దివ్యాంగ పిల్లలకు అవసరమైన ఉపకరణాలు కొరకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో భవిత కేంద్రం రీసోర్స్ టీచర్ అనురాధ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఉషారాణి, సీఆర్‌పీ సుధాకర్, ఫోర్ట్ సంస్థ ప్రతినిధి నరసింహులు, ఫిజియోథెరపిస్ట్ సరళకుమారి, కేర్ గివర్ గంగరత్నమ్మ, దివ్యాంగ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హౌసింగ్ లబ్ధిదారులను రుణాలతో ఆదుకోండి : ఎంపిపి

**తంబళ్లపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలోని జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులకు ఐకేపీ ద్వారా రుణాలతో ఆదుకోవాలని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి ఐకేపీ ఏపీఎం గంగాధర్‌ను కోరారు. శనివారం హౌసింగ్ సమస్యల పరిష్కార దినం సందర్భంగా మోడల్ స్కూల్, ఇట్నేని వారిపల్లి జగనన్న హౌసింగ్ కాలనీలను సందర్శించారు. జగనన్న కాలనీలలో జరుగుతున్న విధానంపై ప్రజా ప్రతినిధులు, అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు లబిధదారులు నిర్మాణాలకు ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నాయని మొర పెట్టు కోగా ఐకేపీ ద్వారా ఒక్కో లబ్ధిదారునికి రూ.35వేలు రుణం మంజూరుకు ఐకేపీ ఏపీఎం అంగీకరించారు. జగనన్న కాలనీలలో విద్యుత్తు సౌకర్యం ఇప్పటికీ ఏర్పాటు జరిగిందని త్వరలో డ్రైనేజీ కాలువలు నిర్మాణాలు వేగవంతం చేస్తామని ఇంజి నీరింగ్ అసిస్టెంట్ శేషాద్రి, చక్రపాణిరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పీటీఎంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**పెద్దతిప్ప సముద్రం డిసెంబర్ 3, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పిటిఎంలోని భవిత కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రపంచ దివ్యంగుల వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఈ.ఓ. నారాయణ. ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ అధ్యక్షుడు కె.వి రమణ. ఏపీ వికలాంగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు సురేంద్రలు హాజరయ్యారు. అనంతరం దివ్యంగులకు సం బంధిం చిన చెవిటి వారికి చవిటి మిషిన్లు. నడవడానికి స్టాండ్లు. తదితర పరికరాలతో పాటు చిన్నారి బాలబాలులకు స్వీట్లు పంచి పెట్టారు. పెన్నులు. నోటు పుస్తకాలు చిన్నారులకు పంపిణీ చేశారు. దివ్యంగులను ఉద్దేశించి మాట్లాడుతూ 2016 విక లాంగుల హక్కుల చట్టాన్న పొగడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం దివ్యంగులకు పెన్షన్లు ఇస్తున్న పెరిగిన ధరలకు అనుగుణంగా 3000 నుంచి 6000 కు పెంచి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భవిత స్కూల్ జాన్. బాస్ తాలుక నాయ కులు రామచంద్ర. బాస్ మండల నాయకులు కాట్నగల్లు రమణ. వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు శ్రీనివాసులు. వెంకటరమణ. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అనుమతిలేని మందులు అమ్మితే లైసెన్సులు రద్దు

**ముద్దనూరు డిసెంబర్ 3, ప్రభాతవార్త**

కేవలం అనుమతి కలిగిన ఎరువులు, పురుగుమందులను మాత్రమే అమ్మాలని, అనుమతి లేని ఎరువులు పురుగుమందులను అమ్మితే వారి లైసెన్స్ లను రద్దు చేసి, చట్టపరమైన చర్యలను తీసుకుంటామని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.శనివారం ఆయన ఆకస్మికంగా ఎరువులు పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.మండల పరిధిలో గాని, గ్రామాలలో గాని, ఎవరైనా లైసెన్సులు లేకుండా ఎరువులు పురుగుమందుల వ్యాపారం చేస్తే, వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరు వులు పురుగు మందులను అమ్మే ఆయా డీలర్లు తాము అమ్మినవారికి నగదు బిల్లులను ఇవ్వాలని తెలిపారు.స్టాక్ రిజిస్టర్‌లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకో వాలన్నారు. ఆయా దుకాణాలలో లైసెన్సులు, ధరల బోర్డు పట్టిక కనిపించే విధం గా ఉంచాలని తెలిపారు. అనుమతిలేని ఎరువులు, పురుగుమందుల తో పాటు, ఎలాంటి బయో ఉత్పత్తులను అమ్మిన చర్యలు తప్పవన్నారు.కేవలం ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే అమ్మాలని అంతకంటే ఎక్కువ ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎరువులు పురుగు మందుల అమ్మకాల్లో ఎలాంటి అక్రమాలు జరిగినా రైతులు తమ దృష్టికి తీసుకు వస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు

## మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన శ్రీరామ్ పురుషోత్తమ్

**బి.కొత్తకోట డిసెంబర్ 3, ప్రభాతవార్త**



రాష్ట్ర అకడమిక్ మానిటరింగ్ ఆఫీ సర్ శ్రీరామ్ పురుషోత్తం శనివారం బి. కొత్త మోడల్ స్కూల్‌ను తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీ లించారు, పదవ తరగతి విద్యార్థులతో ఆంగ్లభాష నైపుణ్యాల గురించి ప్రశ్నిస్తూ విషయాలను తెలుసుకున్నారు, అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరుచు కోవాలని ప్రభుత్వ సదుపాయాలను అన్నింటినీ వినియోగించుకోవాలని ,రాబోవు 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని, విద్యార్థులను కోరారు. జగనన్న గోరుముద్దలో మెనూ గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ 100 శాతం ఫలితాలు సాధించుటకు కృషి చేయాలని, ఉపాధ్యాయులను ఆదేశించారు ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్, పాఠశాల ప్రిన్సిపల్ శీను నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గుంటి గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**వాల్మీకిపురం, డిసెంబరు 3 ప్రభాతవార్తః**



మండలంలోని చింతపర్తి గ్రామం బహుదానది ఒడ్డున వెలసిన గుంటి గంగమ్మ దేవత అమ్మవారి ఆలయంలో శనివారం హుండీ లెక్కించారు. ఆల యంలో అమ్మవారికి అభిషేకం, అర్చన, విశేషాలం కరణలతో పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి హుండీ లెక్కించగా రూ.77,330లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ధర్మకర్త లక్ష్మీనారా యణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు వెంకటరమణ, బాలు, ఆలయ కమిటీ సభ్యులు సుధాకర్, రమేష్‌బాబు, మురళి, విజయ్ పాల్గొన్నారు.

## జంతర్‌మంతర్‌లో అమరణదీక్ష

**మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :**

వాల్మీకి బోయల హక్కుల ఎస్టి రిజర్వేషన్ కోసం చలో ఢిల్లీ చేపడు తు న్నట్లు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యోగానందబాబు పేర్కొన్నారు. ప్రస్తుతం కర్నూల్‌నుంచి న్యూఢిల్లీ వరకు పాదయాత్ర చేపట్టి జంతర్‌మంతర్‌లో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టడం జరగుతుందని వివరించారు. శనివారం శ్రీమహర్షి వాల్మీకి విగ్రహానికి పాలాభిషేకం, పూజలు చేశారు. కార్యక్రమంలో విఆర్‌పిఎస్ నాయ కులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని లక్కిరెడ్డిపల్లె సివిల్ జడ్జీ డా.శారద పేర్కొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్క రించుకొని శనివారం స్థానిక భవితా కార్యా లయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్కిరెడ్డిపల్లె సివిల్ జడ్జీ డా.శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016లో ఏర్పడిందని వికలాంగుల హక్కుల పరి రక్షణకు ప్రభుత్వాలు తోడ్పడాలన్నారు. దివ్యాంగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఫిజియో థెరపి చేయించి వారిని మానసిక ఒత్తిడి నుంచి సమాజంలో జరిగేటట్లు చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ మెడికల్ దివ్యాంగులకు సకాలంలో అందించి మానసిక ఒత్తిడి నుంచి ఆరోగ్య వంతులుగా చేయాలన్నారు. కార్యక్రమంలో మండల లీగల్ అథారిటీ కమిటీ సభ్యులు వీరబల్లి చెన్నకేష్టయ్య, న్యాయవాదులు సిద్దయ్య, మండల విద్యాశాఖ అధికారి, చక్రియ నాయక్, భవిద్య, ఉపాధ్యాయుడు జనా ర్ధన, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష ఫీజు పేరుతో దోపిడీ..

**కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా పదో తరగతి పరీక్ష ఫీజు రూ.125 వసూలు చేయాల్సి ఉండగా జిల్లాల్లో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు అధికంగా వసూలు చేశారని జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజుకు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తున్నారని డీఈవో దేవరాజు వైఖరికి నిరసనగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కార్యా లయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ జమ్మలమడుగు, వేం పల్లె, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు ప్రాంతాల్లో పాఠశాల విద్యాశాఖ నిబంధనల ప్రకారం పదో తరగతి పరీక్ష ఫీజు రూ.125 ఉండగా అధికంగా ఇష్టానుసారం వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి పాఠశాల లపై విద్యా శాఖాధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్య క్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు శ్రీనివాసులురెడ్డి, అల్లాబకాష్, గౌస్, అతీఫ్, విక్కీ, శివ, మంజునాథ్, రెహమాన్, ప్రశాంత్, సుబ్బరాయుడు, సునీల్, వెంకటరమణ పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి తృతీయ గ్రామోత్సవం

**పెండ్లిమర్రి, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



మండలంలోని వెల్లటూరు గ్రామంలో శనివారం శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి తృతీయ గ్రామోత్సవం అంగరంగ వైభ వంగా నిర్వహించినట్లు ఆలయ గురు స్వాములు నాగమల్లారెడ్డి, నాగభూషణం రెడ్డి తెలిపారు. గణపతి అభిషేకం, అయ్యప్ప పూజ, కలశ పూజ, చెన్నకేశవ స్వామి సన్నిధిలో కేరళ వాయిద్యాలతో, నెల్లూరు వారితో కోలాట కార్యక్రమాల నడుమ ఊరేగింపు జరిగింది. అయ్యప్ప స్వామి గ్రామోత్సవంలో మహిళలు దీపా లతో వైభవంగా అలంకరించారు. నందిమండలం గ్రామ గురుస్వామి పంగా చంద్రశేఖర్ ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. కన్యస్వాములు, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## అయ్యప్పస్వామి పడిపూజ

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నామాలగుట్టపై రాత్రి 8 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో గురు స్వాములు వెంకటేష్, గంగయ్య, నరసిం హారెడ్డి, గంగరాజు, నాగేంద్రబాబు, సుధీ ర్, గంగరాజులు అయ్యప్ప స్వామి భక్తులందరూ వందలాది మందితో అయ్యప్పస్వామి పడిపూజను నిర్వ హించారు. నామాలగుట్ట అయ్యప్ప స్వామి భక్తులతో అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. అయ్యప్ప స్వామి భజనలతో భక్తులు పరవసించిపోయారు. అనంతరం అయ్యప్ప మాలధారణ భక్తులకు బిక్షను ఏర్పాటు చేశారు. ఉదయం మండలంలోని అయ్యప్ప భక్తులు శబరిమలై కొండకు వెళ్లారు. అయ్యప్ప స్వామి భక్తులు గురుస్వాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సిఎం

**గుర్రంకొండ, డిశెంబర్ 3, ప్రభాతవార్త**



మాజీ సర్పంచ్ మాడికిరి జగ న్మోహన్ కుటుంబాన్ని మాజీ సిఎం నల్లారికిరణ్ కుమార్‌రెడ్డి శనివారం పరా మ ర్శించారు. మండలంలోని అమి లేపల్లిగ్రామం దిగువ అమిలేపల్లికి చెంది న మాడికిరి సీతా రామయ్య(93) 15 రోజుల క్రితం మృతి చెందిన విష యం తెలిసిందే. మృతి చెందినపుడు రాలేకపోయినందున శనివారం వచ్చి సీతారామయ్య మృతిపై ఆరా తీశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తరిగొండలో హోటల్ శీనా ఇళ్ళను ఓ నాయకుడు జేసిబీతో పగల గొట్టిన విషయం తెలిసిందే. గౌరి హోటల్ యజమాని శీనాను ఆ సంఘటనపై ఆరా తీసినట్లు తెలిపారు.

## గోడపత్రికలు ఆవిష్కరణ

**పీలేరు, డిసెంబరు 3ప్రభాతవార్తః**



ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గోడ పత్రికను ఆవిష్కరించిన పీలేరు ప్రాంతీయ వైద్య శాల సూపరింటెండెంట్ డేవిడ్ సుకు మార్ ఈనెల 11వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న ఏపీ పబ్లిక్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వజన మహాసభ సంబంధించిన గోడపత్రికను చిత్తూరు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ వైద్య ఉద్యోగుల కోసం నాటి నుంచి నేటి వరకు అనేక సమస్యల సాధనకై పోరాడుతున్న ఏకైక అలుపెరగని యూనియన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అని ఆయన పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లె కళాక్షేత్రంలో జరుగు నని రాష్ట్ర అధ్యక్షులు ఆస్కారావు నిర్ణయించారన్నారు. కార్యమ్రంలో డిస్టిక్ ప్రెసిడెంట్ లక్ష్మీనారా యణ,

## ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**కేవిపల్లె , డిసెంబరు 3 ప్రభాతవార్తః**



మండల విద్యాశాఖాధికారి రెడ్డిబాషా జడ్పీటీసీ గజ్జల శ్రుతి, హెచ్ఎం వై.వి.రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిల్లలకు కల్పించే సౌకర్యాలను తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగిం ది. పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహు మతులు అందించారు. పిల్లలకు వినికిడి యంత్రాలను మరియు వీల్ ఛైర్‌లను అందించడం జరిగింద. ఈకార్యక్రమంలో ఎంఈఓ రెడ్డిబాషా, జడ్పీటీసీ , భవిత పాఠశాల ఉపాధ్యాయులు నేతాజి ఉపాధ్యాయులు, సీఆర్పీలుతల్లిదండ్రులు ఎ ాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాచమల్లు అసత్య ప్రచారం తగదు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 3, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణం వాజ్పేయి నగర్ ఆక్రమిత స్థలాలలో ఉన్న ఇళ్లను హై కోర్టు తీర్పు మేరకే అధికారులు తొలగిం చారని, దీంతో ఎమ్మెల్యే రాచమల్లుకు ఎలాంటి సంబంధం లేకపోయినా అసత్య ప్రచారం చేయడం తగదని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగడాల దస్తగిరి ఎమ్మార్పీఎస్ స్టేట్ కన్వీనర్ సుధాకర్ మాదిగ సంయుక్తంగా పేర్కొన్నారు. శని వారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎమ్మెల్యే రాచమల్లుపై దుష్ప్రచారం చేయడంపై వారు మండిపడ్డారు. వాజ్పేయి నగర వాసులకు న్యాయం జరిగేలా చూడాల్సింది పోయి విమర్శలకు దిగడం సరికాదన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాల సమస్యలకు స్పందిస్తూ ఎమ్మెల్యే వారికి అండగా ఉన్నాడన్నారు. సమావేశం లో ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన అధ్య క్షులు నల్లగట్ల కొండయ్య డీలర్ సుధాకర్ లు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో రాణి తిరుమదేవి విద్యార్థుల ప్రతిభ

**ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 3, ప్రభాతవార్త**



యోగి వేమన యూనివర్సిటీ డిగ్రీ 2 ,4 సెమిస్టర్ రిజల్ట్స్ లో ప్రొద్దుటూరు రాణి తిరుమలదేవి డిగ్రీ కాలేజీ స్టూడెంట్స్ యూనివర్సిటీ స్థాయిలో జిపిఏ సాధించా రని కళాశాల కరెస్పాండంట్ తరుణేందు శేఖర్ శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీఎస్సీ ఎంస్సిస్ 2 ,4 సెమిస్టర్ నందు బి.నందిని 8 .8, కే.స్.ఆరుషీన్ 8 .8 , కే.వైష్ణవి 8 .8, స్.బుర్హాన్ తాబసుమ్ 9.56, డ్.తజకియా ఖానం 9.26 , స్.కరిష్మా 9 .26 ,బస్సీ బయోటెక్నాలజీ నందు బి.సంరిన్ 9 .66, డి.మహబూబ్ ఛాను 9.26 ,జి.ఏం జెలినా మెర్సీ 9 .64, వ్.సుప్రియ 9 .26, బీకామ్ కంప్యూటర్స్ నందు 9 .16 , ఆ.వీ. వసుధ 8 .75, కే.లిఖిత 8 .75 సాధించారని తెలిపారు. వారికీ ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్‌రెడ్డి కళాశాల యాజమాన్యం అభినందించారు.

## మాలమహానాడు జిల్లా అధ్యక్షునిగా జేష్టాది భాస్కర్ నియామకం పట్ల హర్షం

**ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 3, ప్రభాతవార్త**



కడప జిల్లా మాల మహానాడు అధ్య క్షుడిగా జేష్టది భాస్కర్ నియామకంతో పలువురు ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మాలమహానాడు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకల సమావేశంలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు జాకట విజయశేఖర్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఎల్లురి సురేష్‌ని రాయలసీమ అధ్యక్షుడిగా నియమించారు. జిల్లా కార్యదర్శిగా శీను ఉపేంద్ర నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కలిసికట్టుగా పోరా టం చేయాలని, బహుజనులకు న్యాయం జరగాలంటే రాజ్యాధికారం రావా లన్నారు.

## సయ్యద్ వర్గీయులను బీసీల జాబితాలో చేర్చాలి

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



ముస్లింలలోని సయ్యద్ వర్గాన్ని బీసీ జాబితా లో చేర్చాలని సయ్యద్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా కన్వీనర్ సయ్యద్ గౌస్‌పీర్ డిమాండ్ చేశారు. స్థానిక మరియాపురంలోని తన కార్యాలయంలో ప్రభాత వార్తతో మాట్లాడారు. ముస్లింలలోని సయ్యద్ వర్గం ప్రజలు అత్యధికంగా మత సేవకులుగా ఆధ్యాత్మిక జీవితం కొనసాగిస్తు న్నా రన్నారు. నిరుపేదలైన వీరు ఇమాం, మౌజన్, ముజావర్లు, పండితులు, ఫకీర్లు గా కటిక దరిద్రంతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరు అభి వృద్ధి చెందాలంటే రిజర్వేషన్ తప్పక కావాలన్నారు. డిప్యూటీ సీఎం, మైనార్టీ సంక్షేమశాఖా మంత్రి అంజాద్‌బాషా నిరుపేదలైన సయ్యద్‌ల జీవితాలపై దృష్టి సారించి బీసీలుగా గుర్తింపు లభించేందుకు కృషి చేయాలని కోరారు.

## అల్‌షిఫాలో వికలాంగుల దినోత్సవం

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



అంతర్జాతీయ వికలాంగుల దినోత్స వం సందర్భంగా పాత రిమ్స్‌లో ఉన్న ఆల్‌షిఫా కేంద్రంలోని పిల్లలు విద్యార్థు లు కలిసి ర్యాలీని నిర్వహించడం జరిగిం ది. ఈ ర్యాలీని 25వ డివిజన్ హెల్త్ సెక్ర టరీ కవిత ఆల్‌షిఫా నిర్వాహకులు కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కోఆపరేటీవ్ కాలీ నుంచి మొదలై మున్సిపల్ స్టేడియం వరకు సాగింది. హెల్త్ సెక్రటరీ కవిత మాట్లాడుతూ గతం లో కరోనా భయంలో ఈ పిల్లలకు జిల్లా అధికారుల సూచనల మేరకు వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. ఈ పిల్లల తో కలిసి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. దివ్యాంగులం దరికీ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ నాయ కుల వేషధారణలో ప్రత్యేక ఆకర్శణగా నిలిచారు.

## మహిళలు పోరాడితేనే హక్కులు

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



మహిళా సంఘం నగర విస్తృత సమావేశంలో ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహిళ లు చైతన్యవంతులై తిరగబడాలని, పోరా డాలని లేకపోతే తల్లి గర్భంలోనే మహిళని అంతం చేస్తారని రాయలసీమ మహిళా సంఘం నగర విస్తృత సమావేశంలో ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి తెలిపారు.

## పంటకు మందు పిచికారి చేస్తూ ప్రమాదవశాత్తు రైతు మృతి

**రాజుపాళెం,డిశంబరు3,ప్రభాతవవార్త.**

ఆరుగాలం కష్టపడే రైతన్నకు వంటిపైన చొక్కా లేకున్నా తప్పకుండా భుజాన రుమాలు ఉంటుంది అదేరుమాలు తలకుపాగాగా,భుజాన కండువాగా ఎప్పుడు దర్శనమిస్తూ ఉండే రుమాలే ఉరితాడై రైతన్న ఉసురు తీసింది.మండల పరిధిలోని వెంగళాయపల్లె గ్రామంలో శనివారం గోపిరెడ్డి నాగార్జునరెడ్డి(51)అనే ఓరైతు సాగుచేసిన ప్రత్తి పంటను చీడపీడలనుండి రక్షించుటకు ట్రాక్టరు స్ప్రేయర్‌తో మందు పిచికారి చేస్తున్న క్రమంలో భుజాన ఉన్న తువాలు ట్రాక్టరు స్ప్రేయర్ చక్రమంనకు చుట్టుకొని గొంతుకు బిగించుకోవటంతో ఊపిరాడక మృతి చెందాడు. ఈవిషయమై ఏయస్ఐ సుబ్బారెడ్డి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.దీంతో గ్రామంలో విసాదచాయలు అలముకున్నాయి.

## వారంలో రెండురోజులు అన్నదానం

**ప్రొద్దుటూరు డిసెంబర్ 3, ప్రభాతవార్త**



వారంలో బుధ, శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నదే తన ఆకాంక్ష అని సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజ గోపాల్ పేర్కొన్నారు. అందులో భాగంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కరోనా సమయంలో ప్రజలు ఎదు ర్కొన్న ఇబ్బందులు చూసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో రామచంద్ర రాజు రమేష్ రాజు నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు రామయ్య గౌడ్ శంకర్ భాస్కర్ గౌడ్ అక్రమ్ రమణ ప్రసాద్ జయచంద్ర నల్లం రవిశంకర్ వీరయ్య పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో వర్క్‌షాప్, గెస్ట్ లెక్చర్

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ 3వ సంవత్సరం ఈసీఈ విద్యార్థులకు 2, 3తేదీల్లో సీనియర్ కంట్రోల్ సాఫ్ట్ వేర్ ఇంజినీర్-2, ప్లూయన్సీ బెస్ట్ ఇండి యా లిమిటెడ్ ఎం.బాలకృష్ణంరాజుచే ద కంప్లీట్ మ్యాట్ ల్యాబ్ మాస్టరీ ఫ్రం ఎ బిగినెర్స్ టు ఆన్ ఎక్స్‌పర్ట్ అనే అంశంపై రెండురోజుల పాటు వర్క్‌షాప్ బీటెక్ 3వ సంవతరం సివిల్ వారికి డిజైన్ అండ్ డ్రాయింగ్ ఆఫ్ రీఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ స్ట్రక్చర్స్ అనే అంశంపై హైదరాబాదుకు చెందిన ప్రొఫెసర్ వి.రవికుమార్ తో శనివారం గెస్ట్‌లెక్చర్ నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. వర్క్‌షాప్‌లో భాగంగా బాలకృష్ణంరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో మ్యాట్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ చిన్న ప్రాజెక్టుల నుంచి పెద్ద ప్రాజెక్టుల వరకు ఉపయోగ పడుతుందన్నారు. ఈసీఈ హెచ్ఓడీ డా.శివ మాట్లాడుతూ మ్యాట్ ల్యాబ్ సాధన చేయడం ద్వారా ఇండస్ట్రీస్‌లో కూడా వర్క్ చేయడానికి సులభంగా ఉంటుంద న్నారు. ప్రొఫెసర్ రవికుమార్ మాట్లాడుతూ స్లాప్ డిజైన్ పైన డ్రాయింగ్, డిజై నింగ్ ఎలా చేయాలని వివరంగా తెలియజేశారు. ఛైర్మన్ బసి రెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకల్యాణ్ రెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి ఇటువంటి వర్క్‌షాప్‌లను గెస్ట్ లెక్చర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో సివిల్ హెచ్ఓడీ సురేష బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యపు గింజను గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలి

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజకు గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలిశ్రీనివాసరావు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ దిగుబడి దాదాపు 80లక్షల టన్నులు ఉండగా, పూర్తి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. కానీ ప్రభుత్వం కేవలం 30 లక్షల టన్నులు మాత్రమే లక్ష్యంగా పెట్టుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. 15 రోజుల్లో కేవలం ఐదులక్షల టన్నులు మాత్రమే సేకరించారన్నారు. 17శాతం తేమ ఉంటేనే కొనుగోలు చేస్తా మనడం సరికాదన్నారు. తేమ శాతం అధికంగా ఉన్నా, తడిసిన ధాన్యం ఉన్నా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. లోడింగ్, అన్‌లోడింగ్ ఛార్జీలు సైతం రైతుల వద్ద నుంచి మిల్లర్లు వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్య దర్శి చీకటిచార్లెస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

## విద్యను దూరం చేయడానికే స్కాలర్‌షిప్పులు రద్దు

**– రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆరీఫుల్లా**

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 3, ప్రభాతవార్త:**



మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకే మోదీ ప్రభుత్వం ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు రద్దు చేసిం దని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరీఫుల్లా ఆరోపించారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పులు 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని చెప్పి తీరా దరఖాస్తు చేసుకున్నాక 1 నుంచి 8వ తరగతి వరకు స్కాలర్ షిప్పులు రద్దు చేస్తున్నట్లు మోదీ ప్రకటించడం దుర్మార్గమన్నారు. కేవలం 9 నుంచి 10 తరగతుల వారికే స్కాలర్ షిప్పులు అందించడంలో ఆంతర్యం కేవలం మైనార్టీలకు విద్యను అందనివ్వకూడదనే దురుద్దేశమన్నారు. ముస్లిం పర్సనల్‌లా బోర్డు కూడా దీన్ని ఖండించిందన్నారు. ముందు నుంచి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఎలా అమలు చేస్తున్నారో అలాగే చేయాలని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ గ్రౌండ్‌లో వికలాంగుల దినోత్సవం

**కడప ఏడురోడ్లు, డిసెంబరు 3, ప్రభాతవార్త:**

కడప నగరం మున్సిపల్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో శనివారం సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత వికలాంగుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగుల సమస్య లపై అవగాహన పెంపొందించడం వికలాంగుల గౌరవం, హక్కులు, వారికి సహ య సహకారాలు అందించడం ఈ దినోత్సవం ముఖ్య లక్ష్యమన్నారు. దేశంలోని జనాభాలో నాలుగు నుంచి 9శాతం మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారు. వికలాంగ పిల్లల విద్య కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలలో వికలాంగులకు మూడు శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించారన్నారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 గురించి వివరించారు. మానసిక హెల్త్ కేర్ యాక్ట్ 2017 గురించి తెలిపారు. వైకల్యం ఉన్న పిల్లలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతు లు, హిజ్రాలు, వయో వృద్దుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కృష్ణ కిశోర్, ఐఆర్‌టీ కోఆర్డినేటర్ కేశవరెడ్డి, పునరావాస అధికారి శ్రీకాంత్, ఎన్జీవోలు, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజేంద్రప్రసాద్ 138వ జయంతి వేడుకలు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 3, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో శనివారం భారతదేశ ప్రథమ రాష్ట్రపతి దివంగత డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ 138వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటా నికి తిరుమల తిరుపతి దేవస్థానముల దార్మిక మండలి సభ్యులు మూల రామ మునిరెడ్డి, చైతన్యసాంఘిక సేవాసంఘం అధ్యక్షులు వెంకట రమణయ్య పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా.మూలె రామ మునిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అకుంఠిత దేశ భక్తుడని అనేక పోరాటాలలో బ్రిటీష్ వారిని ఎదిరించి జైలు పాలయ్యారని అన్నారు. మనదేశానికి ప్రథమ రాష్ట్రపతి గా పనిచేశారన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెజ్, రవిబాబు శ్రీనివాసులరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిజ్రాల ఇంటి నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ

**ప్రొద్దుటూరు డిసెంబర్ 3, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణంలోని 40 మంది హిజ్రాలకు కొత్తపల్లి పంచాయతీ పరిధి లోని మీనాపురం జగనన్న కాలనీలో ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 40 మంది హిజ్రాలకు ఒకే చోట ఇంటి పట్టాలు కేటాయించామని ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం 1,80,000 లు , అదనంగా ఖర్చయ్యే 35వేలు తానే భరించి పూర్తి గా ఇంటి నిర్మాణం చేపట్టి వారికి అందజేస్తామన్నారు. అంతేగాకుండా కాలనీలో తగిన మౌలిక వసతులు త్వరిత గతిన ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి కౌన్సిలర్లు పిట్ట బాలాజీ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి కొత్తపల్లి పంచా యతీ సెక్రెటరీ నరసింహులు గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడిగా చందు

**వాల్మీకిపురం, డిసెంబరు 3 ప్రభాతవార్తః**



మండల ఏఐఎస్ఎఫ్ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షు లుగా చందు, కార్యదర్శి గణేష్, కోశాది కారి దత్తాత్రేయతో పాటుగా 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి మాధవ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు.

# దివ్యాంగులకు భవితా కేంద్రాలు వరం



వీరబల్లి.డిసెంబర్ 03 ప్రభాతవార్త

దివ్యాంగులకు భవితా కేంద్రాలు వరమని వీరబల్లి ఎంఈవో ఎం.గిరివరదయ్య తెలపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను శనివారం వీరబల్లి మండల విద్యాశాఖ కార్యాలయం నందు ఘనంగా జరిపారు. మండల విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిధిగా పాల్గొని దివ్యాంగులతల్లిదండ్రులకు పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తెలియజేశారు. పిల్లలను భవితా కేంద్రంనందు చేర్పించడం మరియు ఫిజియోథెరపి క్యాంపును వినియోగించుకోవాలని సూచించారు. పిల్లలకు బహుమతులు, మిఠాయి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో వీరబల్లి ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ వలి, ఐఇఆర్పి రామాంజులురెడ్డి, నిరంజని, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మందుల విక్రయాలలో నిబంధనలు పాటించాలి



దువ్వూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని పురుగుల మందుల దుకాణదారులు మందులు విక్రయిస్తే సమయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని లేదంటే లైసెన్సులు రద్దు చేస్తామని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలి పారు. శనివారం మండలంలోని దువ్వూరులో 5 దుకాణాలను తనిఖీ చేశారు. ఇటీవల రాజుపాళెం మండలంలో ఓ రైతు వినియోగించిన పురుగు మందు వల్ల మినుము పంట దెబ్బతిందని వ్యవసాయ శాఖాధికారులు అప్రమత్తమయ్యారు. అందులో భాగంగా దువ్వూరులో మందుల దుకాణాలలో ఎటువంటి మందులు విక్రయిసున్నారు. వాటికి సంబంధించిన పత్రాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. రైతులకు విక్రయించే మందులకు రషీదులు ఇవ్వాలని, లేదంటే చర్యలు తీసుకుంటామన్నారు. బయో మందులు ఎవరూ విక్రయించరాదన్నారు.

# స్విమ్మింగ్ ఎంపికలు పూర్తి



కడప కార్పొరేషన్, డిసెంబరు 3, ప్రభాతవార్త:

7వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్, జూనియర్స్ స్విమ్మింగ్ పోటీలు ఈనెల 10, 11 తేదీల్లో కాకినాడలో అల్లూరి సీతారామరాజు మైదానంలో జరగ నున్నట్లు సెక్రటరీ రాజశేఖర్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఎంపికలను శనివారం కడప వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూలులోని స్విమ్మింగ్‌ఫూల్ బాలబాలికల స్విమ్మింగ్ పోటీలు నిర్వహించారు. ఖేల్ ఇండియా మానిటరింగ్ కోచ్ శ్రీనివాస్‌సింగ్, స్పెషల్ ఆఫీసర్ బాషా, మొహిద్దీన్ పోటీలను ప్రారంభించారు. స్విమ్మింగ్ సెక్రటరీ రాజశేఖర్ కోచ్‌లు రాజేంద్ర, ధనుంజయరెడ్డి నిర్వహించారు.

**ఎంపికైన సబ్ జూనియర్స్ బాలురు..** జ్ఞాన అఖిలేష్, త్రిభువన్‌రెడ్డి, కార్తికేయ రాయల్, లోకేష్, సబ్ జూనియర్ బాలికలు .. మోక్షప్రియ, దీక్షిత, జూనియర్ బాలలు.. మధు కిశోర్, ఎస్‌వీఎస్‌సంతోష్, రామునాయుడు, రామకృష్ణ, నాగార్జున, మాధవ, దినేష్, యశ్వంత్, కార్తికేయ, దేవరాయల్, జూనియర్ బాలికలు.. హిమబిందు, జయలక్ష్మి, రాజ్యలక్ష్మి, హేమలతదేవి ఉన్నారు.

# ఆర్థిక లావాదేవీలతో యువకుడు ఆత్మహత్య

దువ్వూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని అశోక్‌నగర్ వీధికి చెందిన ఎస్.మహ్మద్ పీరా (35) అనే యువకుడు ఆర్థిక లావాదేవీలలో మధ్యవర్తిగా ఉంటూ ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మహ్మద్ పీరా దువ్వూరులోని నంద్యాల రోడ్డులోని టీవీఎస్ షోరూంలో మేనేజరుగా పని చేసేవాడు. ఇటీవల యజమానికి ఆర్థిక విషయాలలో చేదోడుగా ఉంటూ పలువురు వ్యక్తుల నుంచి డబ్బులు తీసుకొచ్చి యజమానికి ఇచ్చేవాడు. తానే ప్రామిసరి నోట్లు రాయించే వాడు. ఇటీవల మహ్మద్ పీరా తెచ్చిన డబ్బులకు వారు ఒత్తిడి చేయడంతో ఆ విషయాన్ని యజమాని సుబ్బిరెడ్డి తెలిపారు. అయితే ఆయన నీవు తెచ్చిన డబ్బులకు నాకు సంబంధం లేదని అది నీవే చెల్లించుకోవాలని ఖరాఖండిగా తెలిపాడు. దీంతో మహ్మద్ పీరా శుక్రవారం మధ్యాహ్నం శనిగలలో పురుగులు రాకుండా వినియోగించే విష గుళికలను మింగాడు. అసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మైదుకూరు అర్బన్ ఎస్సై మద్దిలేటి, దువ్వూరు ఎస్సై రాఘవేంద్రరెడ్డిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సెల్ఫీ వీడియో ప్రకారం నలుగురిపై కేసు నమోదు చేశామన్నారు. త్వరలో వారిని అరెస్టు చేస్తామని తెలిపారు.

# వికలాంగులకు సహకారం అందించాలి



చిట్వేలి, డిసెంబరు 3 ప్రభాతవార్త

అంగవైకల్యంతో జన్మించిన పిల్లలు తల్లిదండ్రులకు దేవుడు ఇచ్చిన వరాలు అని మండల విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం చిట్వేలిలోని భవిత కేంద్రంలో అంగవైకల్య పిల్లలతో కలిసి ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. తాను మాట్లాడుతూ తల్లిదండ్రులు వికలాంగుల పిల్లలను భారంగా చూడకూడదని బాధ్యతగా వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు. సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనిషి ఎదుగుదలకు అంగవైకల్యం అడ్డు కాదని వారిలో ఏదోక రంగంలో రాణించే సృజనాత్మకత దాగి ఉంటుందని దానికి అనుగుణంగా తల్లి దండ్రులు వారిని పెంచాలని అన్నారు. పిల్లలందరికి మిఠాయిలను గ్రామ ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి అందించగా హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వరరావు భోజనాలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి హైస్కూల్ ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయులు మస్తాన్, భవిత సెంటర్ ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, సహోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యవసాయాధికారిగా సుధా

కురబలకోట, డిసెంబర్ 3 ప్రభాతవార్త :

మండల వ్యవసాయఅధికారిణిగా సుధా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఏఓ క్రిష్ణవేణి బదిలీపై వెళ్ళారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా నగిరి ఏఓగా పనిచేస్తున్న సుధాను కురబలకోటకు బదిలీ చేశారు. ఈ సందర్భగా ఆమె మట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన సీఎం

**- జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాషా**



కమలాపురం, డిసెంబరు 3, ప్రభాతవార్త:

టీడీపీ కార్యాలయంలో శనివారం టీడీపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాషా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి మైనార్టీల మీద కక్ష కట్టి మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసి పరిపాలన సాగిస్తున్నారన్నారు. సీఎం జగన్ జిల్లా మైనార్టీల సమస్యలు వెల్లువలా ఉన్నాయని కనీసం మన జిల్లా సమస్యలనైనా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ ప్రభుత్వం రూ.28 కోట్లతో హజ్ హౌస్ నిర్మాణం చేపట్టి పనులన్నీ పూర్తి చేసినా దాన్ని గాలికి వది లేశారని మండిపడ్డారు. మైనార్టీల సంక్షేమం కోసం దుల్హన్ పథకం నిబంధనలు సడలించి నిరుపేదలకు వర్తించేలా చూడాలన్నారు. మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌ఎంట్ మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు తక్షణమే పెంచాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జిల్లా బీసీ ఉపాధ్యక్షులు శంకర్‌యాదవ్, కడప పార్లమెంటు తెదేపా రైతు మీడియా కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, కమలాపురం మండల ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

# అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్‌కు ఘన సత్కారం



బద్వేలు అర్బన్, డిసెంబరు 03 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తున్న అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ సేవలు ఎంతో సంతోషకరం అని పెద్దిస్ మెన్స్‌వేర్ అధినేత పెద్ది వెంకట సుధాకర్ అన్నారు. శనివరం పోరుమామిళ్ళ రోడ్‌లోని నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దిస్ మెన్స్‌వేర్ షాపును అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ చేతుల మీదుగా ప్రారంభించారు. వారికి ప్రత్యేక గుచ్ఛంతో ఆహ్వానించి శాలువా, పూల మాలలతో సత్కరించారు. బద్వేలు ప్రాంత ప్రజలకు అవసరమైన వివిధ రకాల నగరాన్ని తలపించే విధంగా రెడిమేడ్ దుస్తులు చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, ఆడిటర్ సిరిగిరి వెంకటేశ్వర్లు, వల్లంకొండు సూర్య, సీనియర్ పాత్రికేయుడు ఆవుల కృష్ణ కిషోర్‌తో పాటు పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల భూ ఆక్రమితదారులపై చర్యలు తీసుకుంటాం

చిట్వేలి, డిసెంబరు 3 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిధిలోని రాజుకుంట పంచాయతి అనుంపల్లె గ్రామంలో 'పాఠశాల స్థలం కబ్జాకు గురువుతుందని' ప్రభాతవార్తలో ప్రచురితమైన వార్తకు మండల రెవెన్యూ అధికారి మురళీకృష్ణను వివరణ అడుగ్గా, పాఠశాల ప్రాంగణంలో ఉన్న స్థలం కొందరు ఆక్రమించిన మాట వాస్తవమేనని దానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు. కాగా సదరు స్థల ఆక్రమణపై పలుమార్లు తహశిల్దారును సంప్రదించామని, ఆ స్థలాన్ని పాఠశాలకి కేటాయించమని అడిగామని, కంచెను అధికారులు తొలగించినా తిరిగి సదరు వ్యక్తులు కంచె ఏర్పాటు చేసుకున్నారని ఎలాంటి పరిష్కారం దొరకలేదని, భావితరాల పిల్లల అవసరాల కోసం ఉపయోగపడే ఆ స్థలంపై న్యాయం జరగకుంటే జిల్లా ఉన్నతాధికారులను ఆశ్రయిస్తామని గ్రామస్థులు తెలిపారు.

# మండల సర్వసభ్య సమావేశం



చిట్వేలి, డిసెంబరు 3 ప్రభాతవార్త

మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం మండల అభివృద్ధి సభాభవనంలో ఎంపిపి టంగుటూరి చంద్ర అధ్యక్షతన ఎంపిడిఒ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు తమశాఖ పరిధిలో చేపట్టిన, చేపడుతున్న పనులను గురించి అజెండా ప్రకారం వివరించారు. పశుసంవర్ధకశాఖ అధికారిని భువనేశ్వరి మాట్లాడుతూ పశువుల్లో నట్టల నివారణకు, భయపెడుతున్న బొబ్బల వ్యాధికి టీకాలు వేస్తున్నామని అన్నారు. గడ్డి విత్తనాలను పలు రకాల మిశ్రమ దానాను రైతులకు అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ఈ క్రాప్ బుకింగ్‌ను పూర్తి చేశామని తద్వారా రైతులకు కావాల్సిన ఎరువులను, పండిన పంటకు గిట్టుబాటు ధరను, నష్టపరిహారాన్ని అంచనా వేసేందుకు వీలుంటుందని అన్నారు. 5462 మంది రైతులకు 11493000 మొత్తాన్ని రైతుభరోసా కింద మండల పరిధిలో అందించామన్నారు. రెవెన్యూ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలోని 31 రేషన్ షాపులకుగాను 13086 మందికి ప్రతినెల రేషన్ అందిస్తున్నామని అన్నారు. ఓటరు కార్డును ఆధార్‌కార్డుతో అనుసంధాన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఉప ఎంపిపి సుబ్రమణ్యం రెడ్డి, మండల డిసిసి బ్యాంకు ఛైర్మన్ ప్రదీప్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సీమపై అభిమానముంటే రాజధాని సాధించండి

**- డా.కుంచం వెంకట సుబ్బారెడ్డి**



ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 3, ప్రభాతవార్త:

వెనకబడిన రాయలసీమ ప్రాంతం నుంచి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు దమ్ముంటే ఎగ్జిక్యూటీవ్ క్యాపిటల్ సాధనకు కృషి చేయాలని లేకుంటే ప్రత్యేక రాయలసీమ ఏర్పాటుకు కృషి చేయాలని 3 రాజధానుల కోసం గళమెత్తితే ఇక వారు తగిన మూల్యం చెల్లించక తప్పదని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డా.కుంచం వెంకట సుబ్బారెడ్డి హెచ్చరించారు. మన నీల్లు, మన నిధులు, మన నియామకాలతో ముందుకెళ్తే మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు బంగారు మయమే. మన రాయలసీమ అస్తిత్వాన్ని మన రాయలసీమ ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామని, రాయలసీమ జెండాను ఎగురవేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# ఉద్యానశాఖ ఆధ్వర్యంలో చీనీ తోటలో తోటబడి

కమలాపురం, డిసెంబరు 3, ప్రభాతవార్త:

కమలాపురం మండలం చిన్నచెప్పలి గ్రామ పంచాయతీలో ఉద్యానశాఖ అధికారులు చీనీ తోటలో తోటబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానాధికారి సింధూరి చీనీ చెట్లలో వేరుకుళ్ల సమస్య గురించి వివరించారు. జీవ శిలీంద్రనాసిని అయిన ట్రెకోడెర్మా విరిడి గురించి రైతులకు వివరించారు. నేలలో వ్యాపించే సిలీంద్రాలను ట్రెకోడెర్మా విరిడి వాడకం వల్ల అరికట్టవచ్చున్నారు. దీన్ని తయూరు చేసుకోవడానికి 90 కిలోల పశువుల ఎరువు, 10 కిలోల వేప పిండిని బాగా కలిపి అందులో టెక్రోడెర్మా పార్ములేషన్ 2 కిలోలు బాగా కలిపి తగినంత తేమ ఉండేలా చూసుకోవాలని తరువాత ఈ మిశ్రమం పైన గోనెసంచితో కప్పి నీరు చిలకరించుకోవాలన్నారు. ఇలా వారం పది రోజులకు తెల్లటి బూజులాగా శిలీంద్రం పెరగడం జరుగుతుంది. ఈ మిశ్రమాన్ని పాదులలో వేయడం ద్వారా వేరుకుళ్ల తెగుళ్లను సమర్థవంతంగా అరికట్ట వచ్చన్నారు. ఈ తోటబడి కార్యక్రమానికి సి.రాజుపాళెం గ్రామ సర్పంచ్ మేకల రాజారెడ్డి, ఉద్యాన సమాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తిరుమల నుండి శ్రీశైలం వరకు పాదయాత్రకు వైసీపీ నాయకుల మద్దతు



బద్వేలు అర్బన్, డిసెంబరు 03 ప్రభాతవార్త :

తిరుమల నుండి శ్రీశైలం వరకు పాదయాత్ర చేపట్టి బద్వేలుకు చేరుకున్న ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాదయాత్రకు శనివారం ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్‌తో పాటు పలువురు వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికి పాదయాత్రకు మద్దతు తెలిపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన ప్రజలకు అత్యంత చేరువగా ఉండాలని ఆకాంక్షించారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలన పట్ల తమ పాదయాత్రలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఏ రాష్ట్రంలో లేని విదంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు సువర్ణ పరిపాలన అందిస్తున్నారని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి అన్నారు. నాలుగు రోడ్ల కూడలిలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, అమ్మవారిశాల సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, దిండుగుర్తి సుబ్బరాయుడు, యాదాళ్ళ కృష్ణమూర్తి, పబ్బతి సురేంద్ర బాబు, పబ్బతి సత్యనారాయణ, సుబ్బరాజుతో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు సత్కరించి, ముఖ్యమంత్రి పరిపాలనపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ అల్లా బకాష్, వైసీపీ నాయకులు వంకెల పోలిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి, యద్దారెడ్డి, బిజ్జం రమణ, అనిల్ కుమార్ రాజు, గానుగపెంట రమేష్ బాబు, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, పోతిరెడ్డి గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 5 నుంచి రవీంద్రనగర్ దర్గా 134వ ఉరుసు ఉత్సవాలు

**- పీఠాధిపతి సయ్యద్ షా తాహిరుల్లా ఖాద్రీ**



కడప ఏడురోడ్లు, డిసెంబరు 3, ప్రభాతవార్త:

ఈనెల 5వ తేదీ నుంచి 7 వరకు రవీంద్రనగర్ దర్గా హజరత్ సయ్యద్‌షా అలీ మురాద్ సాహెబ్ 134వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని పీఠాధిపతి ముంతవల్లి సయ్యద్‌షా తాహిరుల్లా ఖాద్రీ తెలిపారు. శనివారం రవీంద్రనగర్‌లోని దర్గా సమీపంలోని తమ కార్యాలయంలో ఉరుసుకు సంబంధించిన పోస్టరును విడుదల చేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 5వ తేదీ సోమవారం గంధం నిర్వహిస్తామని, గంధం సజ్జాద నసీద్ ముతవల్లి ఇంటి వద్ద నుంచి పకీర్లు, తాశాన్‌లతో ఊరేగింపుగా వచ్చి గంధం సమర్పిస్తారన్నారు. 6వ తేదీ మంగళవారం ఉరుసు ఉత్సవాల్లో ఇంటి వద్ద నుంచి పూలచాందినీతో పెద్ద ఎత్తున ఊరేగింపుగా పాత బస్టాండు, ఏడురోడ్ల మీదుగా దర్గా చేరుకొని పూల చాందినీ స్వామికి సమర్పిస్తారన్నారు. అనంతరం పకీర్ల మేళ తదుపరి ఫాతెహా చేసి భక్తులకు ప్రసాదాలు పంచిపెడతారని తెలిపారు. కావునా కడప జిల్లాలోని భక్తులు, కవులు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అన్వర్ హాదీ సర్దార్, గులాం, రసూల్, షబ్బీర్ బాషా, బషీర్ బుకారి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో జీవించాలి



సంబేపల్లి.డిసెంబర్ 03 ప్రభాతవార్త

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో జీవించాలని ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రత్యేక ఉపాధ్యాయిని రాపూరి సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులలో ఒక్కొక్కరిలో ఒక ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభ ఆదారంగా ముందుకు వెళ్లాలన్నారు. దివ్యాంగుల పట్ల చిన్నచూపు చూపరాదని వారికి అన్ని విషయాలలో సమాన అవకాశాలు కల్పించాలని బాధ్యత ప్రతి పౌరుడుపైన ఉందన్నారు. అనంతరం ఆటల పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రెడ్డెయ్యరెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామయ్య, నబీరసూల్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడలలో సత్తాచాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు



చిన్నమండెం.డిసెంబర్ 03 ప్రభాతవార్త

చిన్నమండెం ఆదర్శ పాఠశాల విద్యార్థులు పలు క్రీడలలో సత్తాచాటారని ప్రిన్సిపల్ వి.రమేష్, పిడి కె.రామాంజనేయులు తెలియజేశారు. అండర్-19 ఖోఖోలో జి.పల్లవి, కె.సాయి ప్రసన్న, అండర్-17 టెన్నికాయిట్‌లో రెడ్డెప్పనాయుడు, క్రికెట్‌లో సంపత్‌కుమార్, హ్యాండ్‌బాల్‌లో మమత, జాహ్నవి, అండర్-14 హ్యాండ్‌బాల్‌లో ఎస్.లోకేష్, ఎ.వైష్ణవిలు జిల్లా స్థాయిలో అద్భుతమైన ప్రదర్శన కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరందరిని ప్రిన్సిపల్ వి.రమేష్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అభినందించారు. అలాగే వీరి ఎంపికకు కృషి చేసిన పిడి రామాంజనేయులు, కోచ్.బి.కన్యాకుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

# ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక



రామాపురం.డిసెంబర్ 03 ప్రభాతవార్త

మండలంలో 2020-21, 2021-22 సంవత్సరాలలో జరగిన మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 30 కోట్ల నిధులతో చేపట్టిన పనులకు గాను శనివారం ఉపాధి హామీ కార్యాలయం ప్రాంగణంలో అన్నమయ్య జిల్లా మద్దిలేటి ఆధ్వర్యంలో ఓపెన్ ఫోరం నిర్వహించారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన ఉపాధి హామీ పనులు సంబందించిన పనులు నివేదికను ఓపెన్ ఫోరంలో అధికారులు ఎదుట ఎస్ఆర్పీలు, డిఆర్‌పి నివేదికలను గ్రామ సభలో చదివి వినిపించారు. రామాపురం మండలంలో 13 గ్రామ పంచాయతీలో సోషల ఆడిట్ అధికారులు పనులను పరిశీలించారు. తనిఖీ చేసిన పనుల నివేదికను ఓపెన్ ఫోరంలో అధికారులు ఎదుట చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పడి మద్దిలేటి, విజిలెన్స్ ఆఫీసర్ ప్రకాష్, మాజీ ఎంపిపి మండల కన్వీనర్ గడికోట జనార్దన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి మానస వెంకటరమణ, ఎంపిడివో హైదర్‌వలి, ఏపివో సురేంద్రరెడ్డి, వైఎస్సార్‌సిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు అయోధ్యపురం నాగభూషణ్‌రెడ్డి, పాలవల వెంకటరెడ్డి, భూమారపు రామాంజులు,సింగిలివిండో అధ్య క్షుడు ఆదినారయణరెడ్డి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# లేఔట్‌ను తనిఖీ చేసిన అధికారులు



పెద్దతిప్పసముద్రం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

పెద్దతిప్పసముద్రం మండలంలోని టి.సదుం గ్రామంలోని జగనన్న కాలనీ లేవుట్ ను ఎంపీడీవో గిరిధర్ రెడ్డి శనివారం జరుగుతున్న హౌసింగ్ కాలనీ పనులను పరిశీలించారు. హౌసింగ్ అర్హులైన వారితో ఎంపీడీవో గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ హౌసింగ్ పనుల్లో నాణ్యతతో కలిగి ఉండాలని హౌసింగ్ పనులను వేగవంతంగా చేయడానికి కృషి చేయాలని వారిని వివరించారు ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారికి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామని ఆయన కొనియాడారు. ముఖ్యముగా ప్రతి వారానికి ఒక్కసారి శనివారం రోజున హౌసింగ్ డే కార్యక్రమం భాగంగా హౌసింగ్ పనులను పరిశీలించడం వాటిపై తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మండలంలోని జగనన్న లేవుడ్లలో హౌసింగ్ పనులపై ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం సాంబశివ. హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారులు నాగార్జునరెడ్డికి సత్కారం



బద్వేలు అర్బన్, డిసెంబరు 03 ప్రభాతవార్త :

రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డిని శనివారం బద్వేలు వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, రూపరాంపేట శివాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ మడకల రఘురామిరెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తూ ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఎంతగానో కృషి చేసిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి సేవలను గుర్తించి వారిని పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారులుగా నియమించడం ఎంతో సంతోషకరం అని, భవిష్యత్తులో ఇటువంటి పదవులు రాష్ట్రా స్థాయిలో మరెన్నో అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, శివాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ శంకర్ రెడ్డి, పుల్లారెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే



కడప, డిసెంబర్ 3 ప్రభాతవార్త :

కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల కల్చరల్ కమిటీ విభాగం వారి ఆధ్వర్యంలో నూతన బీటెక్ విద్యార్థులకు ఆరాబ్ద్ -2కె22 ఫ్రెషర్స్ డే ని కళాశాల సభా సమావేశ మందిరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ ముందుగా కళాశాలను ఎంచుకున్న విద్యార్థులను, వారి యొక్క తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ మీ జీవితంలో ఈ రోజు చిరస్మరణీయం రోజు అనీ, సుదీర్ఘంగా నాలుగు దశాబ్దాల కాలం పైచిలుకు ఎందరో పేద ఇంజనీర్లను తీర్చిదిద్ది నీడనిచ్చిన మహా వృక్షం కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల అని, నేడు మీరు కూడా ఈ నాలుగు సంవత్సరాలు కళాశాల వనరులను ఉపయోగించుకొని అంకితభావం క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఇటు తల్లిదండ్రుల ఆశయాలను,అటు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నత రంగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్యం పాటలు ,చిన్నచిన్న స్కిట్ లతో, విద్యార్థులు ఎంతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధాన చార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి, వివిధ విభాగాల అధిపతులు, డీన్లు, కల్చరల్ కమిటీ సమన్వయకర్త వీరశంకర్, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకేపాటి అనసూయమ్మకు పెనుబాల నివాళి



కడప, డిసెంబర్ 3 ప్రభాతవార్త :

ఆకేపాటి అమరనాధరెడ్డి మాతృమూర్తి అనసూయమ్మ శుక్రవారం మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే అంత్యక్రియలు కార్యక్రమానికి రాజంపేట మండలం అకేపాటి ఎస్టేట్ నందు చేరుకొని అనసూయమ్మ భౌతికాయానికి పూలగుచ్ఛం సమర్పించి మౌనంపాటించి. ఘన నివాళులు అర్పించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్. హోల్డర్. పెనుబాల విజయ్ కుమార్, 14వ డివిజన్ బాబు. కార్పొరేటర్, 48వ డివిజన్ ఇంచార్జ్ డి. ఓబులేసు. వైఎస్ఆర్సిపి నాయకులు. శ్యాంసన్, స్వర్ణ లక్ష్మీనారాయణరావు, అశోక్ తదితరులు నివాళులు అర్పించారు.

# ఘనంగా దివ్యాంగులు దినోత్సవం



గాలివీడు.డిసెంబర్ 03 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గాలవీడు యందు శనివారం హెడ్ మాస్టర్ బి.రెడ్డెన్న ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం జరుపబడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దివ్యాంగులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి విద్యార్థులను ప్రోత్సహించి దేశాభివృద్ధిలో వీరి భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. బయాలజీ ఉపాధ్యాయిని సౌభాగ్యమ్మ మాట్లాడుతూ లోపాలు శరీరానికే తప్ప మనసుకు కాదని విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపింది. ఐఇడిఎస్ఎస్ ఉపాధ్యాయిన శారదా మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాల గురించి తెలియజేశారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు బి.రెడ్డెన్న చేతులు మీదుగా ప్రదానం చేశారు.

KSRM
COLLEGE OF ENGINEERING
KSNR

SPOT&CAT-B-ADMISSIONS 2022-23 (I-B.TECH)

Eligible candidates for admission into I Year B.Tech., courses who are Eligible &not taken admission in any college can attend on 05.12.2022 by 5.00 PM in the college premises with all original certificates for filling up the vacant seats as given below.

B.Tech: CE, EEE, ME, ECE, CSE & AIML

The rule of reservation will be followed for converting the reserved vacancies, if candidates of specific category are not available.

Note:Students joining under spot admissions will not be eligible for fee reimbursement.

EAPCET Code : KSRM PRINCIPAL

SPOT&CAT-B ADMISSIONS 2022-23 (I-M.TECH)

A few seats are available for admission into I-M.Tech in the branches of GTE,PS,RE,EMB&VLSI,AIDS for the year 2022-23. Interested and eligible candidates having a minimum of 50% of marks for OC category and 45% for BC,SC,ST category in B.Tech/Equivalent examination students may attend for SPOT & CAT-B admissions on or before 05.12.2022 by 5.00 PM

APPGCET Code : KSRM1 PRINCIPAL

K.S.R.M. COLLEGE OF MANAGEMENT STUDIES, KADAPA
( Approved by AICTE, New Delhi and Affiliated to JNTUA, Anantapuramu)
KSNR

MANAGEMENT/SPOT ADMISSIONS FOR MBA 2022-2023

A few leftover seats are available in MBA. All the eligible candidates are requested to attend in person along with Original Certificates on or before 07.12.2022. Admissions are made as per the guidelines of APSCHE

ICET CODE : KSRM PRINCIPAL

www.ksrmmba.ac.in

CONTACT PHONE NUMBERS

9440352335, 9493339222, 9440169375, 7013122231, 9398151350, 8919936410

ksrmceofficial www.ksrmce.ac.in 8143731980, 8575697569

K.L.M
COLLEGE OF ENGINEERING FOR WOMEN
KSNR

SPOT & CAT-B ADMISSIONS 2022-23 (I-B.TECH)

A few seats are available for admission into I B.Tech in the branches of AI&ML, AI&DS, ECE & CSE for the year 2022-23.
Interested and eligible candidates having a minimum of 45% of marks for OC category and 40% for BC,SC,ST category in Inter/Equivalent examination students may attend for spot & cat-B admissions on or before 08.12.2022 & with late fee Rs.2,000/- on09-12-2022 to 12-12-2022 by 5.00 PM.

Note:Students joining under spot admissions will not be eligible for fee reimbursement.

EAPCET Code : KLMW PRINCIPAL

SPOT & CAT-B ADMISSIONS 2022-23 (I-M.TECH)

A few seats are available for admission into First M.Tech in the branches of JAECME (ECE) forthe year 2022-23. Interested and eligible candidates having a minimum of 50% of marks for OC category and 45% for BC,SC,ST category in B.Tech/Equivalent examination students may attend for spot & cat-B admissions on or before 06.12.2022 & with late fee Rs.2,000/- on 07-12-2022 to12-12-2022 by 5.00 PM.

PGECET Code : KLMW PRINCIPAL

MANAGEMENT/SPOT ADMISSIONS FOR MBA 2022-2023

A few leftover seats are available in MBA. All the eligible candidates are requested to attend in person along with Original Certificates on or before 07.12.2022. Admissions are made as per the guidelines of APSCHE

ICET Code : KLMW PRINCIPAL

CONTACT PHONE NUMBERS

91777 29199 - 98666 59594 - 94405 18363 - 97058 92302 - 94412 10167